# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.23-09-2016 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 15-09-2016. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/237- ది.30-06-2016న గురువారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/238- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/239- ధరఖాస్తుదారులు శ్రీ కొల్లూరి వెంకట రమణ, తండ్రి: శ్రీకోటేశ్వరరావు 2) శ్రీ కొల్లూరి వెంకట శివకుమార్, తండ్రి: శ్రీకోటేశ్వరరావు, 3) శ్రీ కొల్లూరి వెంకట నరసింహారావు, తండ్రి: శ్రీకోటేశ్వరరావు తమ ధరఖాస్తులో ఆర్.ఎస్.నెం.134/3, 4 డోర్ నెం.59ఎ-16-1/7, టీచర్స్ కాలనీ, పటమటలోని మొత్తం 633.97 చ.మీ.ల స్థలమును నివాస ఉపయోగం నుండి వాణిజ్య (కమర్షియల్) ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము మొత్తం 633.97 చ.మీ.లు, R.S. No.134/3,4, L.P.No.290/79, ప్లాటు నెం.1, 2, డోర్ నెం.59ఎ-16-1/7, పటమటలో వున్నది. సదరు స్థలమునకు ఉత్తరం వైపున గల గురునానక్ రోడ్డు వెడల్పు 80'-0" మరియు ప్రస్తుతము తూర్పు వైపు రోడ్డు 33'-0" వున్నది. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రయివేటు స్థలం 633.97 చ.మీ. R.S.No.134/3, 4, పటమటలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయివున్నట్లు తెలిపివున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము రెసిడెన్షియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది మరియు ఉత్తరం వైపున 80'-0" అడుగుల వెడల్పు రోడ్డు వున్నది. సదరు స్థలము రోడ్డును ఆనుకొనివున్నది. సదరు ఏరియా వాణిజ్య భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెందుచున్నది. గతంలో చాలాకాలం క్రితం నివాస యోగ్యముగా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము వాణిజ్యయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై పటమట ఆర్.ఎస్. నెం.134/3,4 లోని మొత్తం 633.97 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు కోరిన విధంగా నివాస వినియోగం నుండి వాణిజ్య వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలు చేయడమైనది. ప్రస్తుతము కమీషనర్, CRDA వారు నెం.CRDA-11025/5/2016-AD.9, ది.25.5.2016గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 M.A. & U.D. వారు ది.23.4.2016 గల ఉత్తర్వులలో భూ వినియోగమార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసివున్నట్లు

తెలుపుచూ భూ వినియోగ మార్పిడి (CLU) ధరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్‌లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

1. కౌన్సిల్ తీర్మానం.

కావున పటమట R.S. No.134/3,4 సమీప డోర్ నెం.59ఎ-16-1/7 లోని మొత్తం: 633.97 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు శ్రీ కొల్లూరి వెంకట రమణ, తండ్రి: శ్రీకోటేశ్వరరావు 2) శ్రీ కొల్లూరి వెంకట శివకుమార్, తండ్రి: శ్రీకోటేశ్వరరావు, 3) శ్రీ కొల్లూరి వెంకట నరసింహారావు, తండ్రి: శ్రీకోటేశ్వరరావు కోరిన విధంగా నివాస ఉపయోగం నుండి వాణిజ్య ఉపయోగమునకు భూమిని వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-120524/2016)

4/240- దరఖాస్తుదారు శ్రీమతి పప్పు లక్ష్మి, శ్రీమతి పసగాడి పద్మ, శ్రీమతి గుండారపు ఆదిలక్ష్మి, తమ ధరఖాస్తులో భవానీపురంలోని ఆర్.ఎస్.నెం.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3లోని మొత్తం: 862.86 చ.మీ.ల స్థలమును పరిశ్రమల ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము మొత్తం 862.86 చ.మీ.లు, R.S.No.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3 భవానీపురంలో వున్నది. సదరు స్థలము 33'-0" అడుగుల వెడల్పు తూర్పు వైపు గ్రావెల్ రోడ్డు వున్నది. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రయివేటు స్థలం 862.86 చ.మీ. R.S.No.92/A1 భవానీపురంలో వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయివున్నట్లు తెలిపివున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము ఇండస్ట్రియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది మరియు తూర్పు వైపున ఇప్పటికే 33'-0" అడుగుల వెడల్పు రోడ్డు వున్నది. సదరు స్థలము భూమిపై చదును చేయబడి అభివృద్ధి చెందిన 33'-0" అడుగుల రోడ్డు కలిగి స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా నివాస భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలాకాలం క్రితం ఇండస్ట్రియల్‌గా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము నివాసయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై భవానీపురం ఆర్.ఎస్.నెం.92/A1లోని మొత్తం 862.86 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు కోరిన విధంగా ఇండస్ట్రియల్ వినియోగం నుండి నివాస వినియోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు వసూలుచేసి కమీషనర్, CRDA విజయవాడ వారికి ది.4.3.2016న లేఖ వ్రాయుగా, కమీషనర్, CRDA వారు నెం.CRDA-11025/5/2016-AD.9, ది.25.5.2016గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms.No.95 M.A. & U.D. వారు ది.23.4.2016 గల ఉత్తర్వులలో భూ వినియోగమార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసివున్నట్లు తెలుపుచూ భూ వినియోగ మార్పిడి (CLU) ధరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్‌లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

1. కౌన్సిల్ తీర్మానం.
2. డెవలప్‌మెంట్ ఇమ్‌ప్యాక్ట్ అసెస్మెంట్

కావున భవానీపురం R.S.No.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3లోని మొత్తం 862.86 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు శ్రీమతి పప్పు లక్ష్మి మరియు ఇతరులు కోరిన విధంగా ఇండస్ట్రియల్ ఉపయోగం నుండి నివాస ఉపయోగంనకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదనను కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-154271/2016)

5/241- దరఖాస్తుదారు శ్రీ దివికృష్ణ, శ్రీ గట్టె భాస్కరరావు, శ్రీ దివి సీతారామయ్య, శ్రీ గట్టే వెంకటేశ్వర్లు తమ ధరఖాస్తులో భవానీపురంలోని ఆర్.ఎస్.నెం.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3లోని మొత్తం 1337.4 చ.మీ.ల స్థలమును పరిశ్రమల ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది సదరు స్థలము మొత్తం 1332.15 చ.మీ.లు, R.S.No.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3 భవానీపురంలో వున్నది. సదరు స్థలము ధక్షిణం వైపు 33'-0'' అడుగుల రోడ్డు, ఉత్తరం వైపున 33'-6'' అడుగులు తూర్పు వైపున గ్రావెల్ రోడ్డు సదరు రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయర్ గారి రిమార్కుల ప్రకారం మొత్తం ప్రయివేటు స్థలం 1332.15 చ.మీ.వున్నట్లు సదరు స్థలములో ప్రభుత్వ భూమి ఆక్రమణ ఏదియూ లేనట్లు మరియు కొలతలు, రోడ్డు కొలతలు రికార్డుల ప్రకారం మరియు నేలపై సరిపోయివున్నట్లు తెలిపివున్నారు.

జోనల్ డెవలప్మెంట్ ప్లాన్ (ZDP) ప్రకారం సదరు స్థలము ఇండస్ట్రియల్ ఉపయోగంగా మార్క్ చేయబడినది. సదరు స్థలము భూమిపై చదును చేయబడి అభివృద్ధి చెందిన 33'-0'' అడుగుల రోడ్డు కలిగి స్థలమునకు దారి కలిగివున్నది. సదరు ఏరియా నివాస భవనాల నిర్మాణంలో అభివృద్ధి చెందివున్నది. గతంలో చాలాకాలం క్రితం ఇండస్ట్రియల్గా ఉపయోగించబడివున్నది. సదరు స్థలము నివాసయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ఇందుపై భవానీపురం ఆర్.ఎస్. నెం.92/A1లోని మొత్తం 1332.15 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు కోరిన విధంగా ఇండస్ట్రీయల్ ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూ వినియోగ మార్పిడి చేయుటకు నిర్ణీత ఫీజు రూ.66,870/-లు వసూలు చేసి కమీషనర్, CRDA విజయవాడ వారికి ది.4.3.2016న లేఖ వ్రాయగా, కమీషనర్, CRDA వారు నెం.CRDA-11025/5/2016-AD.9 ది.25.5.2016 గల లేఖలో ప్రభుత్వం వారు G.O.Ms. No.95 M.A. & U.D. వారు ది.23.4.2016 గల ఉత్తర్వులలో భూ వినియోగ మార్పిడి అధికారాలను CRDA పరిధిలో CRDA వారికి డెలిగేట్ చేసివున్నట్లు తెలుపుచూ భూ వినియోగ మార్పిడి (CLU) ధరఖాస్తులను నిర్ణీత ఫార్మెట్లలో పూర్తిచేసి ఈ క్రింద తెలిపిన వాటితో ప్రతిపాదన పంపవలసినదిగా కోరివున్నారు.

1. కౌన్సిల్ తీర్మానం.
2. డెవలప్మెంట్ ఇమ్ప్యాక్ట్ అసెస్మెంట్

కావున భవానీపురం R.S.No.92/A1 సమీప డోర్ నెం.75-2-45/3లోని మొత్తం 1337.4 చ.మీ.ల స్థలము ధరఖాస్తుదారులు శ్రీ దివికృష్ణ మరియు ఇతరులు కోరిన విధంగా ఇండస్ట్రీయల్ ఉపయోగం నుండి నివాస ఉపయోగంనకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు ప్రతిపాదన కమీషనరు, CRDA వారికి పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-154272/2016)

6/242- ధరఖాస్తుదారులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి తమ ధరఖాస్తులో భవానీపురంలోని ఆర్.ఎస్.నెం.43/3 సమీప డోర్ నెం.76-1/1, ప్లాటు నెం.1, ఫేజ్-2, హౌసింగ్ బోర్డు లోని మొత్తం 797.93 చ.మీ.ల స్థలమును పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) ఉపయోగం నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగమార్పిడి చేయవలసినదిగా కోరివున్నారు.

అందుపై సదరు యజమానులు శ్రీమతి పోలిశెట్టి కోకిలాంబ, భర్త: నాగ మల్లేశ్వరరావు మరియు శ్రీ పోలిశెట్టి నాగ మల్లేశ్వర రావు, తండ్రి: రఘుపతి వారికి సర్వే నెం.49/3 నందు 797.93 చ.మీ స్థలము కలదనియు, సదరు భూమి విజయవాడ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను ప్రకారము నివాస వినియోగ జోన్‌గా సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి స్థలముగా నమోదు చేసి యున్నారనియు, సదరు భూమి షరీఫ్ మరియు రషీద్ హుస్సేన్, తండ్రి: అసదుల్లా హుస్సేన్ వారికి డాక్యుమెంటు నెం.1843/1997 ద్వారా ఎ.పి.హౌసింగ్ బోర్డు వారి ద్వారా కొనుగోలు చేసియున్నారనియు, వారి నుండి సదరు అర్జీదారులకు డాక్యుమెంటు నెం.4143/2002, ది.31-5-2002 ద్వారా రిజిష్టర్ అయివున్నదనియు తెలియజేయడమైనది. సదరు భూమిని హౌసింగ్ బోర్డు వారి నుండి పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు కొనియున్నందున భూ వినియోగ మార్పిడి కొరకు అర్జీదారులు అర్జీని దాఖలు చేసుకొనియున్నారని తెలియజేయడమైనది.

సదరు అంశముపై తెలియజేయునది సదరు స్థలము ఎ.పి.హెచ్.బి. లే-అవుట్ ఎల్.పి.నెం.25/2006 ప్రకారము ఎ.పి.హౌసింగ్ బోర్డు వారు అర్జీదారులు దాఖలు చేసిన స్థలమును కేవలము పబ్లిక్ మరియు సెమీ పబ్లిక్ (స్కూల్ జోన్) వినియోగము కొరకు వినియోగించుకొను నిమిత్తము కేటాయించుట జరిగినది.

కావున అర్జీదారులు కోరిన అంశమును పరిశీలనార్ధము మరియు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి1-103908/2016)

7/243- శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ డివిజను కార్పొరేటరు గారు 42వ డివిజనులో ఏలూరు లాకుల సెంటర్ నందు గల కౌతా పూర్ణానందం గారి పేరున గల కాంప్లెక్సు మరియు హోటల్ లాడ్జి మరియు కళ్యాణమండపమునకు గత 60 సంవత్సరములుగా మునిసిపల్ టాక్స్ విధించుటలేదని తెలిసినది. కావున, వెంటనే మునిసిపల్ టాక్స్ విధించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ డివిజను కార్పొరేటరు గారి ప్రతిపాదనపై కౌన్సిల్ నెం.21/134, ది.30-6-2016 న గల తీర్మానం ప్రకారం ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించి యున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానం ప్రకారం ఆఫీసు వారి రిమార్కులను ఈ దిగువ పొందుపరచడమైనది.

1) 42వ ఎలక్షన్ వార్డుకి సంబంధించి 13వ రెవిన్యూ వార్డులోని డోరు నెం.26-27-22 గల యింటి అసెస్మెంట్ నెం.435009 (New) 138051/1 (old) కౌతా సుబ్బారావు మరియు కౌతా పూర్ణానందం పేరుతో కలదు.
2) సదరు అస్తికి పన్ను మినహాయింపు కొరకు గతములో కోర్టులో దాఖలు చేసిన O.S.No.1235/2007 దావాలో కౌతా పూర్ణానందం విలాస్ చౌల్ట్రీ వారికి అనుకూలముగా తీర్పు వచ్చినందున కార్పొరేషన్ వారు 12వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు విజయవాడలో A.S.No.315/11 ద్వారా అప్పీలు చేయడమైనది.

3) అందుపై, గౌరవనీయ 12వ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంటు డిక్రీ కార్పోరేషన్ వారికి అనుకూలముగా తీర్పు వచ్చినందున మరలా గౌరవనీయ హై కోర్టులో SA.No.226/15 ద్వారా కొత్తా పూర్ణానందం విలాస్ చౌల్ట్రీ వారు అప్పీల్‌చేసి యున్నారు. సదరు అప్పీల్ యింకనూ హై కోర్టులో పెండింగులో ఉన్నదని తెలియచేయడమైనది.

సదరు ఆస్తిపై ది.1-4-2004 నుండి 31-3-2017 వరకు వడ్డీతో కలిపి రూ.25,06,647-00 యింటి పన్ను బకాయి డ్రైనేజి ఛార్జీలు రూ.11,520-00 బకాయిలు వెరశి మొత్తం రూ.25,18,167/- లు బకాయిలు కలవు. సదరు బకాయిల వసూలు నిమిత్తం కార్పోరేషన్ యాక్టులోని నిబంధనల మేరకు అద్దెదారులకు ఆక్యుపై మరియు అత్యవసర సర్వీసు అయిన డ్రైనేజి కనెక్షన్‌ను తొలగించడం జరిగినది.

శ్రీ కొత్తా పూర్ణానందం విలాస్ చౌల్ట్రీ వారు గౌరవ హై కోర్టులో దాఖలు చేసిన S.A.M.P.637/2015 లో S.A.No.226/2015 పై గౌరవనీయ హై కోర్టు వారు ఇచ్చిన ఇంటీరియమ్ సస్పెన్షన్ ఆర్డర్ ప్రకారం 12వ అదనపు జిల్లా కోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వులను మూడు వారాల పాటు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి యున్నారు.

సదరు గౌరవ హై కోర్టు వారు ఇచ్చిన 3 వారాల సస్పెన్షన్ ఉత్తర్వులను హైదరాబాదులోని మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారికి పంపియున్నాము. మరియు సదరు S.A.No.226/2015కు సంబంధించి వకాల్తా కూడా హైదరాబాదు యం.యస్.సి. గారికి అర్జంటుగా పంపవలసినదిగా లీగల్ సెల్ వారిని కోరి యున్నామని తెలుపుతూ ఉన్న ఆఫీసు రిమార్కులను చదవడమైనది.
(Rc.A9-136437/2016)

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

8/244- 14వ డివిజనులోని ఈ క్రింద ఉదహరించినటువంటి రోడ్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

1) కృష్ణవేణి రోడ్డు
2) శివశంకర్ రోడ్డు
3) పి.ఎమ్.ఆర్. రోడ్డు
4) నీలవేణి రోడ్డు
5) సాయిరామ్ రోడ్డు
6) యర్రపోతు వారి రోడ్డు
7) చెల్లారావు రోడ్డు డౌన్
8) పి.ఎమ్.రంగా రోడ్డు డౌన్
9) అయ్యప్పస్వామి రోడ్డు డౌన్
10) ఎన్.రఘు రోడ్డు డౌన్
11) గాంధీ కాలనీ
12) వెలగపూడి పరంధామయ్య వీధి (పాత STP దగ్గర)
13) పట్టాభి వీధి (పాత STP దగ్గర)
14) శివ గంగాభవానీ రోడ్డు చివర

9/245- 14వ డివిజనులోని బాలాజీనగర్ నుంచి గీతానగర్ అడ్డకట్ట వరకు ఉన్న మట్టిరోడ్డు ప్రక్కనే ఉన్న పెద్ద డ్రయిను పూర్తిగా పడిపోయినందున తక్షణం సదరు డ్రయినును తీసివేసి క్రొత్త కాంక్రీటు డ్రయిను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

10/246- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు వారు విజయవాడ నగరపాలక సంస్థ వారికి కేటాయించినటువంటి నిధులలో ప్రాధాన్యత క్రమములో వార్డు సభ్యులు సూచించిన పనులకు నిధులు కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

11/247- 14వ డివిజనులోని పోలీస్‌కాలనీలోని సంప్-కమ్-పంపింగ్ స్టేషన్ నుంచి రామలింగేశ్వర నగర్‌లోని STP కి వెళ్ళే పైపు లైన్లు తరచుగా పగిలిపోవుట వలన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుచున్నందున తక్షణం సదరు పైపు లైన్ల స్థానంలో క్రొత్త పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

12/248- 14వ డివిజనులోని గాంధీకాలనీ, భూపేష్‌గుప్తా నగర్, రామలింగేశ్వర నగర్ బందరు కాలువ కట్టకు ఇరు వైపులా ఉన్న గృహముల వారికి మంచినీటి సౌకర్యం కొరకు పైపు లైన్లు వేసి మంచినీరు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, ఎం.ఎల్.ఏ.,**
**విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము వారి ప్రతిపాదన:-**

13/249- విజయవాడ నగరములో సుమారు 8000 పర్మిట్ గల CNG ఆటోలు తిరుగుచున్నవి. వీటన్నిటికిగాను విజయవాడ నగరములో పాముల కాలువ (జక్కంపూడి) వద్ద ఒకే ఒక్క CNG ఫిల్లింగ్ స్టేషన్ కలదు. దీని అనుబంధ ఫిల్లింగ్ స్టేషన్లు సింగ్‌నగర్, భవానీపురం, రామవరప్పాడు నందు కలవు. ప్రతినిత్యము CNG ఆటో వారు తప్పనిసరిగా రోజుకు ఒకసారి వారియొక్క ఆటో గ్యాస్ ట్యాంకు నింపుకోవలసియున్నది. ప్రస్తుతము వున్న ఫిల్లింగ్ స్టేషన్‌ల సామర్థ్యము 8000 ఆటోలకు సరిపడా లేదు. గ్యాస్ నింపుకొనుట కొరకు ఒక్కొక్క ఆటో ప్రతి రోజు కనీసం 3 గం.ల నుండి 6 గంటల సమయము బంక్ వద్ద వరుసలో వుండవలసివస్తుంది. అంతే కాకుండా గ్యాస్ లైను రిపేర్ చేసినప్పుడు, ఏమైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు 2, 3 రోజులపాటు గ్యాస్ అందుబాటులోనికి రావడం లేదు. దీని వలన ఆటో కార్మికులు ప్రజలు ఇబ్బందికి గురియగుచున్నారు.

ఈ యొక్క ఇబ్బందిని అధికమించుటకుగాను నూతన ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదు.

ఈ సందర్భముగా తెలియజేయునది ఏమనగా 59వ డివిజన్, కండ్రిక మెయిన్ రోడ్డు RS No.12 part of పాయకాపురం మరియు 63P, 65P, 66P & 69 నందు 1762.76 చ.గజాలు నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము కలదు. సదరు స్థలము మెయిన్ రోడ్డు ఆనుకోని యున్నది మరియు CNG బంక్ ఏర్పాటుకు అనువుగా యున్నది.

కావున, 59 డివిజన్ కండ్రిక నందు గల 1702.76 చ.గజముల ఖాళీ స్థలాన్ని అద్దె ప్రాతిపదిక మీద IOCL లేదా HPCL మరి ఏ యితర గ్యాస్ కంపెనీలకైన లీజుకి ఇవ్వడం ద్వారా కొత్త CNG ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి, CNG ఆటోలకు గ్యాస్ కొరతను తీర్చగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ మరియు**
**వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:-**

14/250- విజయవాడ నగర పరిధిలోని పశ్చిమ నియోజక వర్గములో భవానీపురం పున్నమి ఘాట్ వద్ద వున్న హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయుటకు పది లక్షలు శాంక్షన్ కూడ కౌన్సిల్ ద్వారా చేసినారు. కాని యిప్పటి వరకు అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదు. కనుక వెంటనే పనులు ప్రారంభించాలని ప్రతిపాదించడమైనది.

15/251- విజయవాడ మహా నగరం రాజధానిగా ఏర్పడిన తరువాత జనాభా సంఖ్య మరియు వలసవచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. దీనినిబట్టి ప్రస్తుతం మనకు (VMC లో) రోడ్లు మరియు డివిజన్లలో పనిచేయుచున్న శానిటేషన్ వర్కర్లు సరిపోవుట లేదు. కనుక జనాభా పెరుగుదలనుబట్టి వర్కర్లను మరికొంత మందిని ఎపాయింట్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/252- విజయవాడ నగర పరిధిలో ప్రజల అంగీకారంతో సంబంధం లేకుండా ఎక్కడపడితే అక్కడ సెల్ టవర్స్ నిర్మాణాలు జరుగుతున్నాయి. రేడియేషన్ ప్రభావం ఎక్కువైతుందని ప్రజలు భయపడుచున్నారు. కనుక వాటిని జన సంచారములేని చోట్ల ప్రజలు యిబ్బందిపడకుండా ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

17/253- రాజధాని విజయవాడ నగరం నడి బొడ్డున ఉన్న రామవరప్పాడు నుండి కండ్రిక ఇన్నర్ రింగ్ ఫ్లై-ఓవరు రోడ్డు ఏర్పాటు చేసినారు. ఈ ఇన్నర్ రింగ్ ఫ్లై-ఓవరు రోడ్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనివలన అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఇన్నర్ రింగ్ రోడ్డును మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ గారి ప్రథమ వర్ధంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రారంభించినారు. కావున ఈ ఇన్నర్ రింగ్ ఫ్లై-ఓవరు రోడ్డుకు మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త శ్రీ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ గారి పేరు పెట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

18/254- 14వ డివిజనులోని శానిటరీ సిబ్బంది రోజువారి విధులకు హాజరు కాకపోవుట, సిబ్బందిలో వయసు పైబడిన వారు ఉండుట, ఉన్నవారిలో పని విభజన సరిగా లేకపోవుట, హాజరైన సిబ్బందిలో కొంతమంది వేరే చోట్ల పని చేయుట తదితర కారణాల వలన గత రెండు సంవత్సరములుగా డివిజన్‌లో పారిశుద్ధ్యం క్షీణించి విపరీతమైన దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రకరకాల వ్యాధులకు గురియగుచున్నందున, తక్షణం పారిశుద్ధ్యం మెరుగుదలకు తగు చర్యలు తీసుకొనవలసినదిగాను పారిశుద్ధ్యానికి అవసరమైనటువంటి కొత్త డంపర్ బిన్నులు ఏర్పాటుతోపాటు పారిశుద్ధ్య కార్మికులకు కావలసినటువంటి వస్తువులను కూడా అందజేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోండా ఉమామహేశ్వర రావు, ఎం.ఎల్.ఏ.,</u>**
**<u>విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గము వారి ప్రతిపాదనలు:-</u>**

19/255- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో ముస్లిం మైనారిటీ పిల్లల విద్యకు సంబంధించి ప్రీమెట్రిక్ బాలుర వసతి గృహము లేదు. సెంట్రల్ నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలు ఉచిత విద్య మరియు వసతి కలిగి ఉన్నటువంటి ప్రీమెట్రిక్ వసతి గృహము ఏర్పాటు చేయమని చాలా కాలము నుండి కోరతున్నారు.

అందుకై సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఒక ముస్లిం మైనారిటీ బాలుర వసతి గృహము ఏర్పాటు చేయు విషయములో జిల్లా మైనారిటీ అధికారి గారిని సంప్రదించగా వారు సానుకూలముగా స్పందిస్తూ వంద మంది పిల్లలు చదువుకునే విధంగా మైనారిటీ వసతి గృహము ఏర్పాటు చేయుటకు అవకాశం కలదనియూ అందుకుగాను అరండల్‌పేటలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ హైస్కూలు అనువుగా ఉన్నదని అందులోని ఒక ఫ్లోరు వారికి కేటాయించిన యెడల సదరు వసతి గృహము ఏర్పాటు చేయగలమని తెలియజేసినారు. అందుకుగాను మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ హై స్కూలు నందు సదరు వసతి గృహము ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా శ్రీ కమీషనరు నగరపాలక సంస్థ గారికి లేఖ నెం.ఆర్‌సి.ఏ-282006, తేది: 15-7-2016 నందు ఒక లేఖ రాసినారని తెలియజేసినారు.

ఈ విషయంలో తెలియజేయునదేమనగా అరండల్‌పేటలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ హై స్కూలు పరిశీలించిన పిదప ఆ స్కూలు నందు 2 అంతస్తులు కలదని మొత్తం 200 పిల్లలు చదువుకొనుటకు సామర్థ్యం కలిగి యున్నది. ప్రస్తుతం ఆ స్కూలు

నందు 92 మంది పిల్లలు మాత్రమే చదువుతున్నారు. అందులో 40 మంది దూర ప్రాంతాల నుండి వస్తున్నారు. కావున ఈ స్కూలు లోని ఏదైనా ఒక ఫ్లోరు మైనారిటీ డిపార్టుమెంటు వారికి ఇచ్చిన యెడల ముస్లిం బాలురకు ప్రీమెట్రిక్ మైనారిటీ వసతి గృహము ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉన్నారు.

కావున సదరు స్కూలులో ఒక ఫ్లోరును మైనారిటీ డిపార్టుమెంటు వారికి బాలుర వసతి గృహము ఏర్పాటు చేయుటకు అప్పగించు విషయంలో తగు నిర్ణయం తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

20/256- విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారి తీర్మానం నెం.235, తేది: 30-6-2016 నందు విజయవాడ నగరపాలక సంస్థ వెనుక భాగం నందు గల రాజీవ్‌గాంధీ హోల్ సేల్ పూల మరియు కూరగాయల మార్కెట్ సముదాయము అచ్చట నుండి సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంటు స్థలము నందు డిస్నీ ల్యాండ్ మరియు ఎక్సెల్ ప్లాంటు రోడ్డు కార్నర్ భాగమునకు తరలించుటకు గాను మరియు అందుకుగాను 2 ఎకరాల నగరపాలక సంస్థ స్థలము కేటాయించుచూ తీర్మానించటమే కాకుండా అచ్చట పూల మార్కెట్ మరియు కూరగాయల మార్కెట్‌కు కలిపి 147 షాపులు నిర్మాణం చేయటానికి కమీషనరు గారికి అధికారం ఇస్తూ తీర్మానించిన విషయం చదవటమైనది.

ఈ విషయంలో షాపుల సముదాయం నిర్మాణం నిమిత్తం గౌరవ వ్యవసాయ మంత్రి గారితో పాటు సంబంధిత అధికారులతో చర్చించి దాని నిమిత్తం తయారు చేయబడిన ప్లాను పరిశీలన చేయటమైనది. ఈ సందర్భంలో తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ నందు ప్రతిరోజూ షుమారు 100 టన్నుల కూరగాయల వ్యాపారం జరుగుతున్నది. సదరు కూరగాయలు అన్ని దూర ప్రాంతాల నుండి కంటైనర్ లారీలు మరియు 10 టైర్ల లారీల ద్వారా ఇక్కడికి సరఫరా అవుతున్నది. అలాగే చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుండి కూడా కూరగాయలు ఇక్కడికి సరఫరా చేయబడుతున్నవి. మొత్తం మీద రోజూ 200 నుండి 250 లారీలు లేదా ఆటోలు వచ్చుచున్నవి.

ప్రస్తుతము విజయవాడ నగరం రాజధాని నగరంగా ఉన్నందున మరియు జనాభా సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వారికి తగ్గట్టుగా షాపుల నిర్మాణం చేయవలసిన అవసరం వున్నది. కావున, సదరు మార్కెట్ సముదాయము ఒక మోడల్ హోల్‌సేల్ మార్కెట్‌గా తీర్చిదిద్దవలసిన అవసరం వున్నది. అందుకుగాను విశాలమైన రోడ్లు అలాగే తాజా కూరగాయలు నిల్వ చేసుకొనుటకు పెద్ద పెద్ద షెడ్లు ఒక కాన్ఫరెన్స్ హాలు, క్యాంటీన్ మరియు ఓపెన్ పార్కింగ్ కల్పించవలసిన అవసరం వున్నది. వీటన్నింటినీ కూడా నిర్మాణం చేయుటకు గాను ప్రస్తుతం కేటాయించిన రెండు ఎకరముల స్థలము ఏ మాత్రం సరిపోదు.

కావున, హోల్‌సేల్ పూల మరియు కూరగాయల మార్కెట్ నిర్మాణం కొరకు ఇంతకు ముందు సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంటు నందు కేటాయించిన రెండు ఎకరముల స్థలంతో పాటు అదే చోట మరొక రెండు ఎకరముల స్థలం (మొత్తం నాలుగు ఎకరముల స్థలం) కేటాయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరటమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

21/257- 4వ డివిజన్‌లోని కొండ ప్రాంతము యందు 20 కరెంటు పోల్స్ కావలసినదిగా కోరుచున్నాను. కుమ్మరి బజార్లు, బెత్లెహాం నగర్, యారం వారి వీధి, అంబేద్కర్ వీధి యందు రాత్రులలో కరెంటు లేక చీకటిలో చాలా బాధపడుతున్నారు. కార్మిక నగర్ యందు కూడా కరెంటు పోల్స్ వేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

22/258- 49వ డివిజన్‌లో పాత రాజరాజేశ్వరీపేటలో సైడు డ్రైన్లు పైన చప్టాలు లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళ్లల్లో వాటిని గమనించక పాదచారులు డ్రైన్లలో పడి దెబ్బలు తగిలించుకుంటున్నారు. చాలా చోట్ల పగిలిపోయినవి. ఎర్రకట్ట దిగంగానే రెండవ సందులో 30 చప్టాలు చాలా దారుణంగా పగిలిపోయినవి. వృద్ధులు, వికలాంగులు దాటాలంటే రాత్రి పూట చాలా ఇబ్బందులు పడుచున్నారు. వెంటనే చప్టాలు వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

23/259- 49వ డివిజన్‌లో పాత రాజరాజేశ్వరీపేటలో బీరువాల కంపెనీ తిన్నగా జె.పి.అపార్టుమెంట్స్ వెనకాల సందులో రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్ పైపు లైను వేయమని గత కౌన్సిల్‌లో కూడా పెట్టాము. స్టాండింగ్ కమిటీలో కూడా డస్ట్ పోసి రోడ్డు వేయటానికి పంపించమన్నారు. కానీ ఇప్పటివరకు స్పందన రాలేదు. కనీసం యిప్పుడైనా డస్ట్ పోసి సి.సి.రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్ పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

24/260- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో ఎన్నో సం.ల నుండి కనీసం రోడ్ల సదుపాయం లేదు. ఈ మట్టి రోడ్డును కమాల్ సందు అని పిలుస్తారు. ఈ సందు మరీ దారుణంగా ఉన్నది. ఈ సందులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి కూడా లేదు. వీళ్లకి తక్షణమే సి.సి.రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్ లైను క్రొత్తవి వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

25/261- 49వ డివిజన్ పాత రాజరాజశ్వరీపేటలో ఎర్రకట్ట తిన్నగా ఉన్న సైడు డ్రైన్లు బాగా పగిలిపోయినవి. డ్రైన్లు ధ్వంసమై, వీటి గోడలు కూడా పగిలినాయి. దీనివలన రోడ్లపైకి మురుగునీరు చేరుతున్నది. ఇళ్ళ ముందర మురుగుతో భరించలేని వాసన వస్తుంది. భోజనం కూడా చేయలేకపోతున్నారు. ఈ రోడ్డుకు ఒక ప్రక్కన సైడు డ్రైన్లు ఉన్నవి. కావున, వెంటనే డ్రైన్లు పున:నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

26/262- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో జె.పి.అపార్టుమెంట్స్ దగ్గర ఎదురు రోడ్డులో చిన్నపాటి వర్షానికే మోకాళ్ళ లోతు నీరు వస్తున్నది. చిన్న పిల్లలు స్కూళ్ళకి వెళ్ళాలన్నా వృద్ధులు, వికలాంగులు నడవాలన్నా చాలా బాధ పడుతున్నారు. సి.సి.రోడ్డు వేయవలసినదిగా మరియు ఇరు ప్రక్కలా సైడు డ్రైన్లు కట్టించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ మహమ్మద్ ఫాతుల్లా, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:-**

27/263- నగరపాలక సంస్థ చట్టంలో మునిసిపల్ చట్టం పై అవగాహన ఉన్న వారికి అలాగే మైనారిటీ వర్గాల నుండి కొంతమందిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే చట్టం కలదు. ఆ విధంగా కో-ఆప్షన్ సభ్యులుగా ఎంపిక కాబడిన వారు మునిసిపల్ సమావేశములు, ప్రత్యేక కమిటి సమావేశములకు మాత్రమే పరిమితమవుతున్నారు.

నగరంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లతో పాటు ప్రోటోకాల్‌ను అనుసరించి కో-ఆప్షన్ సభ్యుల పేర్లను కూడా శిలాఫలకాల్లో వేయుటకు ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

28/264- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో నూర్ ఉర్దూ స్కూల్ ప్రక్కన కొంత పోరంబోకు స్థలం ఉన్నది. కేంద్రం నిధులు శాంక్షన్ చేస్తే చిన్న పిల్లలకు ఒక అంగన్‌వాడీ కేంద్రం పెట్టుకుంటామంటున్నారు. లేదా ICDS అంగన్‌వాడీ కేంద్రం వాళ్ళు సొంత నిధులతో కట్టుకుంటామన్నారు. కావున ఈ స్థలాన్ని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-**

29/265- అజిత్‌సింగ్ నగర్ ఏర్పడి 55 సం.ములు అయినది. కార్పోరేషన్ వారి L.P. No.47/74, సర్వే నెంబరు: 17 పార్టు, కార్పోరేషన్ వారు ఎలాట్‌మెంట్‌చేసి రిజిస్ట్రేషన్‌చేసి యిచ్చారు. తదుపరి కొంత మంది అమ్ముకోవడం జరిగినది. ది.01-04-2016 వరకు రిజిస్ట్రేషన్స్ జరిగినవి. ది.01-05-2016 నుండి రిజిస్ట్రేషన్స్ ఆపివేసినారు. ప్రజలు ఎందుకు ఆపారో తెలియక ఆందోళన చెందుతున్నారు. కనుక రిజిస్ట్రేషన్స్ వెంటనే పునరుద్ధరించవలసినదిగా కలెక్టరు గారిని కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు**
**టి.డి.పి. ఫ్లోరు లీడరు గారి ప్రతిపాదనలు:-**

30/266- 26వ డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను పుష్కరాల నిమిత్తం మూసివేసినారు. దానివలన అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. గతంలో M.P. గారి ఫండ్సు నుండి కూడా 10 లక్షలు కేటాయించారు, కానీ ఇప్పటి వరకు అభివృద్ధి జరగలేదు. స్మశాన వాటికను మూసివేసినందువలన ప్రజలు దహన సంస్కారాలకు ఇబ్బంది పడుచున్నారు. అందువలన హిందువుల మనోభావములు దెబ్బతింటున్నాయి. ఆ చుట్టుప్రక్కల ఎక్కడా స్థలం లేదు. కావున, మూసిన స్మశాన వాటికను పున:నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

31/267- 26వ డివిజన్‌లోని హిందూ స్మశాన వాటిక నందు కరంటు మరియు గ్యాస్ ద్వారా దహనం చేసే విధంగా ఏర్పాటు చేయాలని మరియు అక్కడ ఎక్కడా కూడా చుట్టుప్రక్కల ఎలాంటి సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, స్మశానవాటికలందు పైన తెలిపిన సదుపాయములను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/268- 26వ డివిజన్ అండమాని బ్రహ్మయ్య వీధిలో కమ్యూనిటీ హాలుకి MP గారి ఫండు నుండి 5 లక్షలు యిచ్చి యున్నారు. మరియు అదికాక 5 లక్షలు కార్పోరేషన్ వారు యిచ్చి కమ్యూనిటీ హాలుని నిర్మించవలసినదిగాను మరియు ఆ స్థలంలో ట్రాన్స్‌ఫారం వున్నది. దానిని తీసి బయట కార్నర్‌లో వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/269- 26వ డివిజన్ గుప్తా సెంటర్ దగ్గర ఉన్న మన కార్పోరేషన్ వారి సులభా కాంప్లెక్సును పడగొట్టేశారు. ఆ స్థలంలో కమర్షియల్ షాపులు నిర్మించినచో సదరు షాపులకు గుడ్‌విల్ ఇచ్చేవారు చాలామంది ఉన్నారు. కావున ఆ స్థలంలో షాపులు కట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/270- 26వ డివిజన్ RTC రోడ్డు నందు పాకలు తీసిన ఏరియాలో రోడ్డు వెడల్పుకు పోగా మిగిలిన స్థలమును అలా వుంచుట వలన మరలా ఆక్రమణకు గురి అవుతుంది. కావున ఆ స్థలములో కూడా షాపింగ్ కాంప్లెక్సును నిర్మించినచో ఆ ప్రాంతంలో గుడ్‌విల్ ఇచ్చేవారు వున్నారు. ఇలా జరగని పక్షంలో ఆ రోడ్డును పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

35/271- విజయవాడ రాజధాని అయిన సందర్భంగా పెరుగుతున్న ట్రాఫిక్ మరియు జనాభా వలన 46వ డివిజనులోని ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ దగ్గర గల వంతెన వద్ద ట్రాఫిక్ ఎక్కువగా వుండటం వలన నిరంతరం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరొక వంతెన వీలైనంత త్వరగా నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్ బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

36/272- గత కౌన్సిల్‌లో శాంక్షన్ అయి కార్పోరేటర్ అభివృద్ధి నిధుల క్రింద మంజూరైన కట్టా వారి వీధి, కొప్పుల వారి వీధి సి.సి.రోడ్లను తక్షణం ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

37/273- 36వ డివిజన్‌లోని అనేక వీధులలో సి.సి రోడ్లు దెబ్బతినుట వలన మరమ్మత్తులు చేయవలసి యున్నది. కావున, ఆయా వీధులలో (కొప్పుల వారి వీధి, దాసరి వారి వీధి, ఇస్మాయిల్ వీధి తదితర వీధులు) ప్యాచ్ వర్క్స్ చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

38/274- 59వ డివిజన్‌లోని ప్రజాశక్తినగర్‌లోని కొబ్బరిపీచు రోడ్డుకు తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

39/275- 59వ డివిజన్‌లోని కుందావారి కండ్రిక విలేజి పోర్షన్ నందు మిగిలిన చిన్న రోడ్డులను సి.సి రోడ్లుగా వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

40/276- 2016 కృష్ణా పుష్కరాలు జయప్రదం అగునట్లు కృషి చేసిన నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగ, కార్మికులందరికీ అభినందనలు.

కృష్ణా పుష్కరాలు జయప్రదమైన సందర్భముగా నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగ, కార్మికులకు సంబంధించి 10వ వేతన సవరణ బిల్లుల ఎరియర్స్, 2015 D.A ఎరియర్స్ మరియు తదితర బకాయి బిల్లులు ఎక్కౌంట్స్ సెక్షన్ నందు పాస్ చేయబడి, చెల్లించబడకుండా పెండింగ్‌లో ఉన్న బిల్లులు మొత్తం కూడా ఒకే బిల్లుగా 2016 దసరా ఉత్సవాలు కార్యక్రమమునకు ముందుగానే అందరికీ చెల్లించబడేటట్లు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

### శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

41/277-

1. 20వ డివిజన్‌లో అరండల్‌పేట నందు యాసిన్ వీధిలో సైడు డ్రైను నిర్మించవలెను.
2. నసురుల్లా ఖాన్ వీధి, జెండా వీధి నందు నూతనంగా పాతవాటిని ఎత్తు పెంచి కల్వర్టులు నిర్మించవలెను.
3. చాపరాల వారి వీధి సగ భాగం నుండి సి.సి రోడ్లు ఎత్తు పెంచవలెను.
4. అయ్యన్న నాయుడు స్ట్రీట్ మరియు అడ్డ సందులలో పాత 6’-0”అంగుళాల యు.జి.డి ని తొలగించి పెద్ద పైపులు వేయవలెను.
5. అన్నదానసమాజం రోడ్డులో ఉన్నటువంటి అమ్మవారి గుడి దగ్గర ఆక్రమణలు తొలగించి కరంటు స్తంభాలను వెనుకకు జరిపించవలెను.

పైన తెలిపిన పనులన్నింటినీ చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

42/278- 20వ డివిజన్‌లో కొత్త వంతెన నుండి సీతారాంపురం సిగ్నల్స్ వరకు ఉన్న బైపాస్ రోడ్డు నందు ఆక్రమణల వలన ట్రాఫిక్‌కు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. కావున రెండు ప్రక్కలా డ్రైన్ నిర్మించి మధ్యలో డివైడర్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

43/279- అరండల్‌పేట జెండా వీధి నందు ఎన్నో సంవత్సరములుగా మెయిన్ వాటర్ లైను లేక చాలా దూరంగా వున్న అన్నదానసమాజం రోడ్డు నుండి లైను (కనెక్షన్) తీసుకుంటున్నారు. తప్పకుండా మెయిన్ వాటర్ లైను వేయగలరని ప్రతిపాదించడమైనది.

### శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, ఎమ్.ఎల్.ఏ., గారి (విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం) ప్రతిపాదన:-

44/280- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ పరిధిలో గల 53వ డివిజన్ దేవీనగర్‌లో నాలుగు రోడ్ల కూడలికి (మధురానగర్, దేవీనగర్, వాంబేకాలనీ, జి.వి.ఆర్ నగర్) కృష్ణా జిల్లా వాస్తవ్యులు, ప్రముఖ రంగస్థలం నటులు కీ.శే. ఆచంట వెంకట రత్నం నాయుడు పేరును నామకరణం చేయవలసినదిగా స్థానిక ప్రజలు ఎంతో కాలంగా కోరుచున్నారు.

ఈ విషయంలో తెలియజేయునది ఏమనగా కీ.శే. ఆచంట వెంకట రత్నం గారు 1935వ సం.లో కృష్ణాజిల్లా కొండపల్లి గ్రామంలో జన్మించారు. వారి జీవిత కాలంలో షుమారుగా 10,000 లకు పైగా రంగ స్థల ప్రదర్శనలు ఇచ్చి యున్నారు. ఆయన దేశ, విదేశాలలో కూడా అనేక ప్రదర్శనలు ఇచ్చి ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలకు మంచి గుర్తింపు తెచ్చినారు. ఈయన అనేక రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి పురస్కారములు అందుకున్నారు. వీరిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి అవార్డుతో గౌరవించడం జరిగింది. అంతేకాకుండా ఎన్.టి.ఆర్ అవార్డు, హంస అవార్డు ఇంకా అనేక అవార్డులతో గౌరవించడం జరిగింది. కావున కీ.శే. ఆచంట వెంకట రత్నం గారి గౌరవార్థం స్థానిక ప్రజల కోరిక మేరకు దేవీనగర్ కూడలికి వారి పేరు మీద నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

45/281- సత్యనారాయణపురంలోని AKTP స్కూలు కాంపౌండు వాల్‌ని ఆనుకొని వున్న సగం నిర్మాణంలో వున్నటువంటి దాన్ని "జిమ్ మరియు యోగా" సెంటర్‌గా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

46/282- AKTP స్కూలు నందు ఏ కార్పోరేషన్ పాఠశాలలో లేనివిధంగా షుమారుగా 1500 మంది విద్యార్థులు చదువుచున్నారు. వారికి AKTP స్కూలు నందు "బయో టాయిలెట్స్" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

47/283- BRTS రోడ్డు విజయవాడ నగరమునకు ముఖ్యమైన రోడ్డు. రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీని అభివృద్ధి చేయు విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

48/284- 47వ డివిజన్ నందు డ్వాక్రా మహిళలు కలియుటకు, మీటింగులు ఏర్పాటు చేసుకొనుటకు లేదా "పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ" వారి శిక్షణా తరగతులు నిర్వహించుకొనుటకు గానీ ఎటువంటి కమ్యూనిటీ హాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున 47వ డివిజన్‌లో "కమ్యూనిటీ హాలు" ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి. ఫ్లోరు లీడరు గారి ప్రతిపాదన:-**

49/285- విజయవాడ నగరపాలక సంస్థ తరపున ప్రస్తుతము పనిచేయుచున్న లోకల్ కోర్టు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్ల కాలము ది.11-1-2007తో ముగిసినది.

కావున క్రొత్త మునిసిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్లను (MSC) నియమించుటకు ఈ క్రింది తెలిపిన వారిని ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | అడ్వకేట్ పేరు | క్వాలిఫికేషన్ | వయస్సు సం.లు | అనుభవము సం.లు | కేటగిరి |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి పోలవరపు దుర్గా ఝాన్సీ రాణి | B.Com., B.L., | 53 | 25 | O.C. Kamma |
| 2 | శ్రీ సూరగాని విజయకుమార్ | B.Sc., L.L.B P.G. Diploma in Human rights and Cyber Laws | 45 | 17 | B.C.(B) Gowda |
| 3 | శ్రీ వలివేటి లక్ష్మీ నారాయణ | B.Com., B.L., M.Com., M.L. | 47 | 22 | O.C. Brahmin |
| 4 | శ్రీ నోముల శ్రీనివాసరావు | B.Com, B.L., P.G.D.P.M | 52 | 25 | O.C. Vysyas |

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

50/286- కౌన్సిల్ హాలులో కౌన్సిల్ సమావేశం జరుగునపుడు సెల్‌ఫోన్ వాడకం నిషేధించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

51/287- విజయవాడ నగరపాలక సంస్థ నందు డివిజన్ల వారీగా డివిజన్‌కు రూ.15.00 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం జరిగినది. కానీ ఇప్పటి వరకు కొన్ని డివిజన్లలో యింత వరకు పనులు మొదలుపెట్టుట కానీ, టెండర్లు పిలుచుట గానీ జరుగలేదు. కావున, వెంటనే కేటాయించిన టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

52/288- 24వ డివిజన్ నందు స్వర్గపురిలో గ్రీనరీ పూర్తిగా పాడైపోయినది. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకొనివెళ్ళినా, గ్రీనరీ ఏర్పాటు చేయడం లేదు. విశాఖపట్నం, గుంటూరు మాదిరిగా ఏర్పాటు చేయవలసినదిగాను, స్వర్గపురికి వచ్చే వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించవలసిన బాధ్యత మన్పై వున్నందున గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/289- 24వ డివిజన్ నందు పద్మావతీ ఘాట్ వద్ద బహిరంగ మల విసర్జన జరుగుచున్నది. కావున, పద్మావతి ఘాట్‌వద్ద టాయిలెట్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

54/290- 24వ డివిజన్ నందు గల స్వర్గపురిలో శవాలు కాల్చే ప్రదేశములో రేకుల షెడ్డులు పూర్తిగా పాడై పై నుండి వర్షపు నీరు కారుచున్నది. కావున, షెడ్స్‌పై ఉన్నటువంటి రేకులు తొలగించి కొత్తవి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/291- 24వ డివిజన్ నందు అండర్ గ్రౌండు డ్రైనేజి వ్యవస్థ బాగుండలేదు. ఎయిర్ టెక్ మెషిన్‌లు లేదు. దాని వలన ప్రతిసారీ మురుగు నీరు పొంగి రోడ్లపైకి పారుచున్నది. కావున, కృష్ణలంకకుగాను ఎయిర్ టెక్ మెషిన్‌ను ఏర్పాటుచేసి అండర్ గ్రౌండ్ వ్యవస్థను మెరుగుపర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

56/292- 24వడివిజన్ నందు పద్మావతి ఘాట్ మరియు కృష్ణవేణి ఘాట్ పుష్కరాల సమయంలో మోడల్‌గా తయారు చేయడం జరిగినది. కానీ పుష్కరాల అనంతరం ఈ రెండు ఘాట్‌లు స్వీపింగ్ లేక ఘాట్లవద్ద శానిటేషన్ చాలా ఇబ్బందికరముగా వున్నది. కావున, ఒక C.M.E.Y. గ్రూపును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

57/293- 24వ డివిజన్ నందు గల కోత మెషిన్ రోడ్డు ఆనంద భవన్ రోడ్డు, బైరెడ్డి వారి వీధి, గంగానమ్మ గుడి రోడ్డు, స్వర్గపురి అడ్డ సందులు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైను సరైన లెవల్‌లో లేకపోవుట చేత మాటిమాటికీ పొంగి రోడ్లపైకి వస్తున్నవి. కావున, అండర్ గ్రౌండ్ పైపు లైను లెవల్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు**
**టి.డి.పి. ఫ్లోరు లీడరు గారి ప్రతిపాదన:-**

58/294- 26వ డివిజన్‌లోని మాలెంపాటి భాస్కర రావు స్కూల్ ఎదురుగా కమ్యూనిటీ హాలుకి ఎం.పి. గారి ఫండ్స్ నుండి రూ.5.00 లక్షలు కేటాయించారు. మరొక దాత రూ.5.00 లక్షలు ఫండ్స్ ఇచ్చుటకు రడీగా వున్నారు. కావున, ఆ కమ్యూనిటీ హాలుకు "గుండారపు సోమయ్య కమ్యూనిటీ హాల్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

59/295- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో ఎర్రకట్ట దిగువున రెండవ సందులో పెద్ద డ్రైన్ దగ్గర పూర్తిగా కల్వర్టులు ధ్వంసం అయిపోయినవి. కల్వర్టుల క్రింద అదే రోడ్డు చివర డ్రైన్ వరకు సిల్టు బాగా పేరుకుపోయినది. అన్ని కాల్వల్లోని మురుగు నీరు ఈ పెద్ద డ్రైన్ నుండియే వెళ్ళాలి. జె.సి.బి. వెళ్ళదు కావున, పగిలి పోయిన కల్వర్టులు కొత్తవి వేసి, దాని క్రింద సిల్టు అంతా తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

60/296- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలోని శానిటరీ సిబ్బంది రోజువారీ విధులకు హాజరు కావటం లేదు. సిబ్బందిలో చాలా మంది వయస్సు పైబడిన వారు వున్నారు. మొత్తం 13,000 జనాబాకి 28 మంది సిబ్బంది వున్నారు. వాళ్ళలో ఆరుగురు విధులకు రావడం లేదు. కనుక వారి స్థానంలో వేరే సిబ్బందిని నియమిస్తే మంచిది. సంవత్సర కాలముగా ఇదే పరిస్థితి. డివిజన్‌లో పారిశుధ్యం చాలా అధ్వాన్నముగా వున్నది. ఎక్కడి సిల్టు అక్కడే వున్నది. ప్రజలు చీకటి పడితే దోమలతో అల్లాడిపోతున్నారు. తక్షణం పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకొనవలసినదిగా మరియు హాజరుకాని పాత సిబ్బందిని తొలగించి వాళ్ళ స్థానములో కొత్తవారిని వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

61/297- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో 18 కరెంటు పోల్స్ కావలసినదిగా కోరుచున్నాను. జె.పి. అపార్ట్‌మెంట్స్ ఎదురు రోడ్డు దగ్గర, కంసాలిపేట 5వ లైన్, పాత మసీదు 35 గేజ్‌డ్ వద్ద ఎదురు రోడ్డులో కూడా లైట్ స్థంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే కరెంటు పోల్స్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/298- 2016 కృష్ణా పుష్కరాలు జయప్రదం చేసిన నగర ప్రజా ప్రతినిధులు మరియు నగరపాలక సంస్థ అధికారులకు, శానిటరీ సిబ్బందికి అభినందనలు.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు విజయవాడ నగరపాలక సంస్థ ముఖ్య అధికారుల కృషి వలన విజయవాడ నగరపాలక సంస్థకు దేశవ్యాప్త స్థాయిలో 5 అవార్డులు వచ్చిన సందర్భముగా అందరికీ అభినందనలు తెలియజేస్తూ ప్రతిపాదన.

63/299- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో జ్యుడీషియల్ కాలనీ 1వ లైనులో చెత్తా చెదారం తెచ్చి ఇళ్ళముందు పడేస్తున్నారు. అది గాలికి ఎగిరి మెయిన్ రోడ్డు మీద పడిపోవుచున్నది. దీనివలన ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు. కావున, వెంటనే ఒక డంపర్‌బిన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/300- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీపేటలో ఎర్రకట్ట మీద పైప్ లైన్ వేసి 8 నెలలు అయినది. అదే పైపు లైను పగిలిపోయి 2 నెలలు అయినది. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా ఫలితం లేదు. పుష్కరాలకు ముందు పెద్ద పైపు లైను పగిలి ఆ నీరంతా పొంగిపొర్లి యిళ్ళలోకి చేరుచున్నాయి. మురుగునీటి వలన బురద ఏర్పడి అందులో నుండి నడవటానికి ప్రజలు అందరూ యిబ్బందులుపడుచున్నారు. కావున, వెంటనే ఎర్రకట్ట పైపు లైను మరమ్మత్తు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

65/301- 1వ డివిజను పవర్ ఆఫీసు ఆపోజిట్‌లో రోడ్డును గతంలో వేయటం జరిగినది. అది పూర్తిగా వేయలేదు. కొంతమేరకు రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక పూర్తిగా చివరివరకు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

66/302- 1వ డివిజను రామ్‌గోపాల్ థియేటర్ వెనుక ప్రాంతంలో రోడ్డుకు చివర లోపలి ప్రాంతంలో రోడ్డు అసలు వేయలేదు. కనుక ఆ ప్రాంతంలో ప్రజలు నడకకు, వాహనాలకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక రోడ్డును వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

67/303- 1వ డివిజను ఊర్మిళానగర్‌లో రోడ్డును పుష్కర్ గ్రాంటులో సగం వేయటం జరిగినది. మిగిలిన రోడ్డు అస్తవ్యస్తంగా వుండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన రోడ్డును పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

68/304- 1వ డివిజను ఊర్మిళానగర్ పట్టా భూమిలో మంచినీటి సౌకర్యం లేదు. ఇక్కడ 100 కుటుంబాల వారు మంచినీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఈ ప్రాంతం వారికి మంచినీటి సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

69/305- 1వ డివిజను ఏలూరు కాలువ మీద వంతెనకు, రైవస్ కాలువ మీద వంతెనకు, బుడమేరు వంతెనకు లైట్లు ఏర్పాటు చేయలేదు. రాత్రివేళ చీకటిగా ఉన్నందువలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/306- 1వ డివిజను హనుమాన్‌నగర్ ఏరియాలో రైల్వే ట్రాక్ ప్రక్క వున్న కాలువగట్టు ప్రాంతం వారికి నీటి సౌకర్యం లేదు. ఇక్కడ 150 కుటుంబాల వారు నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక వీరికి మంచినీటి పైపు లైను సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీబోండా ఉమా మహేశ్వరరావు, ఎమ్.ఎల్.ఏ**
**(విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం) గారి ప్రతిపాదన:-**

71/307- విజయవాడ 1వ డివిజను రామవరప్పాడు రింగ్ వద్ద అవుటర్ రింగు రోడ్డును కలుపుతూ నూతనంగా 3 వంతెనలు నిర్మాణం పూర్తి అయి ఈ మధ్యనే ప్రారంభించటం జరిగినది.

సదరు 1వ డివిజను రామవరప్పాడు నందు నిర్మించబడిన 3 వంతెనలకు నగర ప్రజల కోరిక మేరకు తెలుగు జాతి ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారి పేరున నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

72/308- 35వ డివిజను పల్లపు ప్రాంతమై గొల్లపాలెంగట్టు ఏరియా నుండి KT రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతము కొద్దిపాటి వర్షం కురిసినా ఈ ప్రాంతం అంతా చెఱువును తలపిస్తున్నది.

ఈ ప్రాంతం పల్లములో ఉండుట వలన వర్షాకాలము దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.

కావున దయచేసి పొట్టి శ్రీరాములు (వాగు సెంటర్) వీధిలో మెరక లేపి సి.సి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

73/309- 35వ డివిజను గొల్లపాలెంగట్టు ఏరియా నుండి కె.టి.రోడ్డు వరకు మధ్యలో వున్న ప్రాంతం కొద్దిపాటి వర్షం కురిసినా ఈ ప్రాంతం అంతా చెఱువును తలపిస్తున్నది.

దశాబ్దాల నుండి ఈ ప్రాంత ప్రజలు వర్షాకాలంలో అనేక యిబ్బందులు పడుతున్నారు.

కావున దయచేసి పీతల కనకయ్య వీధిలో (పొట్టి శ్రీములు వీధి క్రాస్, నన్నే సాహెబ్ వీధి క్రాస్ రోడ్డు) మెరక లేపి సి.సి రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

74/310- 35వ డివిజను ఫ్రైజర్‌పేట (ఎర్రకట్ట) నుండి చిట్టినగర్ మీదుగా గొల్లపాలెం గట్టు మీదుగా రాఘవరెడ్డి రోడ్డు వరకు వున్న ప్రధాన మురుగు కాలువలో మురుగునీరు మరియు వర్షం నీరు కలసిపోయి గొల్లపాలెంగట్టు నుండి కె.టి.రోడ్డు వరకు ఉన్న లోతట్టు ప్రాంతం నీట మునుగుచున్నందున కలుషిత మంచినీరు తాగలేకపోవుచున్నారు. ఈ సమస్య నివారించటానికి చిట్టినగర్ సెంటర్ నుండి కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ (కె.టి.రోడ్డు వెంబడి) వరకు మురుగుకాలువ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/311- 35వ డివిజను ఫ్రైజర్‌పేట వాటర్ ట్యాంక్ ఏరియాలో కొన్ని సంవత్సరముల క్రితం నగరపాలక సంస్థ కోటి రూపాయలు ఖర్చు పెట్టి నూతనముగా మరొక వాటర్ ట్యాంక్ నిర్మించి నిరుపయోగముగా ఉంచినారు.

కమీషనరు హరికిరణ్ గారిని తీసుకువచ్చి నూతన వాటర్ ట్యాంక్‌ను చూపించినాను. ఇప్పటివరకు నగరపాలక సంస్థ వారు స్పందించలేదు.

కావున ఇకనైనా ప్రజా అవసరాల నిమిత్తం ఈ నూతన వాటర్ ట్యాంకును ప్రజలకు ఉపయోగపడేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

76/312- 35వ డివిజను చిట్టినగర్ సెంటర్ నుండి ఫ్రైజర్‌పేట బైపాస్ (ఎర్రకట్ట) రోడ్డులో పచ్చా పాపయ్య నగరపాలక సంస్థ స్కూలు (వేశపోగు వారి వీధి) వరకు వున్న పాత రోడ్డును పుష్కరాల సందర్భంగా ప్రధాన మురుగు కాలువలకు రోడ్డును వెడల్పు చేసినందున ఫ్రైజర్‌పేట కొండ ప్రాంత అప్రోచ్ వీధుల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడినందున తిరిగి వెంటనే బైపాస్ (ఎర్రకట్ట) రోడ్డునకు అప్రోచ్ రహదారులను కలుపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

77/313- 17వ డివిజన్ పరిధిలో సైడు డ్రైన్స్ తీసే వర్కర్లు చాలా తక్కువగా ఉన్నారు. వెంటనే సైడు డ్రైన్స్ తీసే సిబ్బందిని పెంచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

78/314- 17వ డివిజన్‌లో అసంపూర్తిగా వేసిన రోడ్ల వివరాలు:

1) కాపు కల్యాణమండపం దగ్గర రోడ్డుకు కల్వర్టు పూర్తి చేయలేదు.
2) ఆంజనేయ పంతులు వీధిలో సైడు డ్రైన్లు పూర్తి చేయలేదు.
3) వెంకటేశ్వర స్వామి గుడి రోడ్డులో UGD పైపు లైను వేసి, రోడ్డు వేయాలి. ఆ రోడ్డు, పైపులైను ఆగిపోయినది.
4) R & B క్వార్టర్స్ రోడ్డు సగం వేసి వదిలేశారు.
5) నేతాజీ బ్రిడ్జి ప్రక్కన రోడ్డు వేయలేదు.

ఈ రోడ్లన్నీ పుష్కరాల నిమిత్తం వేస్తామని అన్నారు. కానీ అసంపూర్తిగా వదిలేశారు. పూర్తి అయ్యేంత వరకు కాంట్రాక్టర్ గారి బిల్స్ ఆపి ఈ రోడ్లు పూర్తి అయ్యాక బిల్స్ పేమెంటు చేయాలని ఈ రోడ్లన్నీ వెంటనే పూర్తి చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

79/315- 29వ డివిజన్ నందు కెనరా బ్యాంకు కాలనీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సైడు కాలువలు, సి.సి. రోడ్లు లేకపోవుట వలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, స్థానిక ప్రజల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకొని సి.సి.రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు సైడు కాలువలు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

80/316- 29వ డివిజన్‌లో వున్నటువంటి కొండ ప్రాంతములలో వాటర్ లైన్లు అన్నీ గత 30 సంవత్సరముల క్రితం వేసినవి కావడం వలన లీకేజీలు ఎక్కువగా ఉన్నాయి. మరియు తుప్పుపట్టి పాడైపోయినాయి. కావున, పాత పైపుల ప్రదేశములో కొత్త పైపులు వేయవలసినదిగా గతంలో కౌన్సిల్ నందు ప్రతిపాదనలు పెట్టడం జరిగినది. కావున, పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/317- 29వ డివిజన్ నందు గల ఐరన్ యార్డు నందు రోడ్డు మరియు సైడు కాలువలు లేవు. దీనిని చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినది. ఇక్కడ షాపుల వారు రోడ్లు, సైడు కాలువలు లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, సి.సి. రోడ్లు, సైడు డ్రైన్‌లు, కల్వర్టులు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చెన్నుపాటి గాంధీ, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

82/318- విజయవాడలో 12వ తేదీ ఆగస్టు నుంచి 23వ తేదీ ఆగస్టు వరకు జరిగిన పుష్కరాలను విజయవంతంగా జరుపుకున్నాము. దీనికి కారకులైన ముఖ్యమంత్రి గారికి, జిల్లా మంత్రులు శ్రీ దేవినేని ఉమా గారు, శ్రీ కొల్లి రవీంద్ర గారు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీప్రత్తిపాటి పుల్లారావు గారు, విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు, అలాగే శాసన సభ్యులు: శ్రీ గద్దే రామ్మోహన్ గారు, శ్రీ బోండా ఉమా గారు, శ్రీ జలీల్ ఖాన్ గారు, యం.యల్.సి., శ్రీ బుద్దా వెంకన్న గారు, మేయర్ శ్రీకోనేరు శ్రీధర్ గారు, డిప్యూటీ మేయరు శ్రీ గోగుల వెంకట రమణారావు గారు, ఇతర కార్పోరేటర్లు, కో-ఆప్టెడ్ సభ్యులు, జిల్లా కలక్టరు గారు, మన విజయవాడ నగర మున్సిపల్ కమీషనర్ గారు; యస్.ఇ.,గారు; సి.ఇ., గారు; ఇ.ఇ., గార్లు; శానిటరీ స్టాఫ్ అందరూ, పోలీసు అధికారులు మరియు ఇతర అధికార అనధికారులందరూ సమిష్టి కృషితో రాత్రి పగలు కష్టపడి ఈ పుష్కరాలను విజయవంతంగా ముగించిన వారికి మరియు నగరానికి మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా సహకరించిన వివిధ రకాల స్వచ్ఛంధ సంస్థలకు కూడా పేరు పేరున ధన్యవాదాలు తెలుపుచూ ఈ ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి బట్టిపాటి సంధ్యారాణి, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

83/319- 29వ డివిజన్ నందు గల నగరపాలక సంస్థ పార్కుకు గోడలు సరైన ఎత్తు లేక పోవుట వలన రాత్రి మరియు పగటి సమయములలో అసాంఘిక చర్యలు ఎక్కువగా జరుగుచున్నవి. కావున, గోడలు ఎత్తు పెంచి పై భాగమున ఫినిషింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

84/320- 29వ డివిజన్ నందు రామ్ క్వారీ ఎదురుగా గల నాలుగు రోడ్లలో వర్షము వచ్చినప్పుడు మురుగు నీటితో నిండి స్థానిక ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, పైన తెలిపిన రోడ్లకు వాటర్ లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సైడు కాలువలు మరియు సి.సి. రోడ్లను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

85/321- 29వ డివిజన్ నందు గల ఊర్మిళా సుబ్బారావు నగర్ కమ్యూనిటీ హాలు గతములో స్లాబ్‌వేసి నిర్మాణము మధ్యలో ఆగిపోయినది. స్థానికముగా ఈ ప్రాంతములో చాలా నిరుపేదలు ఉంటున్నారు. వీరికి ఎటువంటి కళ్యాణ మండపము లేదు. కావున, కమ్యూనిటీ హాలు నిర్మాణము పూర్తిచేసి స్థానిక ప్రజలకు ఉపయోగకరముగా నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

86/322- 29వ డివిజన్ నందు ఐరన్ యార్డులో ఎక్కువగా ముఠా కార్మికులు పనిచేయుట వలన వారికి టాయిలెట్లు లేక చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, వారి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఐరన్ యార్డు నందు టాయిలెట్స్‌ను నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

87/323- 33వ డివిజనులో గల నాలుగు స్తంభాల సెంటర్ నుండి నాగేంద్రనగర్ వరకు పైకి వెళ్ళే దారిలో ఇరువైపులా మెట్లు లేక ఇబ్బంది పడుచున్నారు. షుమారుగా 25 కుటుంబముల వారు డోరు నెం.1-3/4-65/5 నుండి 1-3/4-69 వరకు గల డోరు నెంబర్ల నందు నివాసముంటున్నారు. అచ్చట నీటి వసతి, కరంటు వున్నవి. మెట్లు లేక పిల్లలు, వృద్ధులు, మహిళలు రాత్రిపూట జారి పడిపోవుచున్నారు.

కావున తమరు పైన వివరించిన స్థానములో మెట్లు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

88/324- 33వ డివిజనులో గల నాలుగు స్తంభాల సెంటర్ కొండపైన నాగేంద్రస్వామి గుడి ప్రక్కన గల డోరు నెం.1-3/4-214 నుండి 217 వరకు రిటైనింగు వాల్ ప్రకృతి వైపరీత్యాలకు కూలి పోయినది.

సదరు రిటైనింగ్ వాల్ అచ్చటి ప్రజల విన్నపముల ప్రకారం తిరిగి పునరుద్ధరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

89/325- 27వ డివిజనులోని RTC వర్కు షాపు రోడ్డుకు పడమర వైపు 8 లింకు రోడ్లు వున్నాయి. వాటిని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు త్రవ్వి వదిలేశారు. వాటిని పూడ్చి సి.సి రోడ్లు, సైడు డ్రైనులు, కల్వర్టులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/326- 27వ డివిజనులో కోళ్ళఫారం రోడ్డు, చర్చి రోడ్లలో ఎప్పుడో పాత కాలంలో వేసిన మంచినీటి పైపులు లీక్ అవుతున్నాయి. అవి చాలా తుప్పు పట్టి పాడైపోయి వున్నాయి. కావున క్రొత్త పైపు లైనులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/327- 27వ డివిజనులోని పున్నమి ఘాట్ నుండి హరిజనవాడ వరకు గల కట్ట రోడ్డును పుష్కరాల నిమిత్తం కట్ చేసియున్నారు. దానిని పూర్తి చేయకపోతే ఈ వర్షాకాలం మరియు నీటి శాతం ఎక్కువైనపుడు అక్కడి ప్రజలకు చాలా ఇబ్బంది. కావున, అక్కడ రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

*****

**ది.23-09-2016 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

92/328- శ్రీమతి ఎమ్.దమయంతి, ఎల్.పి.టి., గారు G.T.W.A (G) H. School, Peddamadi, Srikakulam నుండి స్పౌస్ కేసుపై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకుగాను నిరభ్యంతర సర్టిఫికేట్ కోరియున్నారు.

సదరు విషయముపై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో జూలై, 2016 నాటికి 32 LPT పోస్టులను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించడమైనది. ప్రస్తుతము 12 LPT లు పని చేయుచుండగా 1 పోస్టు ఖాళీగా ఉండడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు 20 vacancy లు వుండగా 19 పోస్టులను డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీకి వ్రాయడమైనది. మిగిలియున్న LPT పోస్టు రోస్టర్ పాయింట్ 33 ST (G) వారి కొరకు కేటాయించడమైనది.

మరియు Lr.Rc.No.K1/1503/2016, dt.27-7-2016 డైరక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ విజయవాడ వారు పై అర్జీదారురాలి బదిలీపై అభ్యంతరము లేదని తెలిపినారు. మరియు ప్రభుత్వపు ఉత్తర్వులు నెం.G.O.Ms.No.823, ది.31-10-2007 ప్రకారం స్పౌస్ కేసును పరిగణనలోనికి తీసుకొనవచ్చును.

కనుక సదరు విషయమై అర్జీదారునకు నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయు విషయమై వ్రాయబడి ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (Rc.K2-109673/2016)

93/329- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా హెచ్చు ఆదాయం పొందుటకుగాను ప్రైవేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002వ సంవత్సరము నుండి టెండర్-కం-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది.

ప్రభుత్వం వారి ప్రకటనల పన్ను విధానం ఇంకనూ ఆమోదం పొందియుండలేదు. మరియు స్ట్రీట్ ఫర్నిచర్ (విజయవాడ నగరమునకు ప్రకటనలపై మాస్టర్ ప్లాను రూపొందించుట) టెండర్స్ ప్రక్రియ మొదలగుటకు కొంత సమయం పట్టును.

తిరిగి నగరములోని ప్రకటనల పన్నును సర్కిల్ వారీగా చిన్న చిన్న బిడ్డర్లను ఆహ్వానించుటకుగాను మూడు సర్కిల్స్‌కు విడి విడిగా రూ.15.00 కోట్లకు నవంబర్, 2015 లో రెండవసారి టెండర్స్ పిలువగా ఎవ్వరూ బిడ్స్ దాఖలు చేసియుండలేదు. ప్రస్తుతం

M/s. ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు కాల పరిమితి ది.1-4-2015 నుండి ది.31-3-2016 వరకు ప్రకటనల పన్ను వసూలు కాంట్రాక్టు ముగిసియున్నది. కావున M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కాంట్రాక్టును ది.01-04-2016 నుండి ది.30-09-2016 వరకు ప్రస్తుతము నెలకు రూ.83,25,000/-ల చొప్పున చెల్లించుచున్న మొత్తముపై 11% పెంపుదల చేయుచూ నెలకు (రూ.83,25,000/-ల పై 11%) (రూ.9,15,750/- + రూ.83,25,000/- = రూ.92,40,750/-) మొత్తం రూ.5,54,44,500/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు పొడిగింపుపై ఆఫీసు వారు తీసుకున్న నిర్ణయమును ఆమోదించవలసినదిగా కోరుచూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.(ఆర్.సి.జి1-163030/10)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) – September, 2016**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీమతి పాల ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

94/330- 18వ డివిజను నందు గల గిరిపురంలోని దొండపాటి ఎల్లయ్య వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను పూర్తిగా పాడైపోయినందున క్రొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను వేసి రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/331- 18వ డివిజను నందు గల ఉడ్‌పేటలోని ఈద కట్టయ్య వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను పూర్తిగా పాడైపోయినందు వలన క్రొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను వేసి రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

96/332- 18వ డివిజను నందు గల గిరిపురంలోని పంది ఏనోబు వీధి మరియు దుర్గం సత్యం వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను పూర్తిగా పాడయిపోయినందు వలన క్రొత్తగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను వేసి రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

97/333- 14 దళిత క్రైస్తవ పేటలకు సంబంధించి క్రీస్తురాజపురంలో గల క్రైస్తవ స్మశానవాటిక సమాధుల స్థలం పూర్తిగా నిండి పోవుటచే ప్రత్యామ్నాయంగా రామలింగేశ్వరనగర్ రుద్రభూమి ప్రక్కన క్రైస్తవ స్మశానవాటికకు కమీషనరుగారు, మేయరుగారు స్థలం కేటాయించటం జరిగినది. అక్కడ చుట్టూ ప్రహరీ గోడ, గేటు, భూమి చదును, బోరింగు పంపు తదితర సౌకర్యములు కల్పించవలసి యున్నవి. కావున 14 దళిత పేటల క్రైస్తవ మనోభావాలను గౌరవిస్తూ మానవతా ధృక్పధంతో మేయరుగారు, కార్పోరేటర్లు ఈ విషయంపై స్పందించి సదరు స్మశానవాటిక స్థలాన్ని చదునుచేసి బోరింగు పంపు, షెడ్డు, ప్రహరీగోడ నిర్మించవలసినదిగా కౌన్సిల్‌వారు ఆమోదించి అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

98/334- 43వ డివిజన్ సాంబమూర్తి రోడ్డులో బావాజీపేట నందు విపరీతంగా ఆక్రమణలు జరిగినవి. టౌన్ ప్లానింగ్ వారికి మరియు ట్రాఫిక్ పోలీస్ వారికి తెలియజేసినా ఏ విధమైన చర్యలూ లేవు. ఇంతకు ముందు కౌన్సిల్ నందు బావాజీపేట సాంబమూర్తి రోడ్డు కాలువ కట్ట యందు కార్పోరేషన్ వారిచే షాపులు కట్టవలసినదిగా తెలియజేసినాము. కనుక అచ్చట షాపులు రేకులతో అయినా కట్టిస్తే కార్పోరేషన్‌కు గణనీయమైన ఆదాయం వచ్చును. కావున, ప్రతిపాదించడమైనది.

99/335- 43వ డివిజన్ సాంబమూర్తి రోడ్డులో కొత్త వంతెన ప్రక్కన మరొక వంతెన నిర్మించాలని గత కౌన్సిల్ నందు అడిగియున్నాను. ఇప్పుడు విజయవాడ నగరము సమీపాన వున్న అమరావతి రాజధాని అయినందున, జనాబా విపరీతంగా పెరిగియున్నది. అందువలన ట్రాఫిక్ యిబ్బందులు ఎదురౌతున్నాయి. ఇచ్చట వంతెన నిర్మించినచో ఈ వంతెన ఏలూరు రోడ్డుకు అనుసంధానముగా వుండుట వలన మనకు ట్రాఫిక్ కష్టాలు వుండవు. కనుక ఇక్కడ త్వరితగతిన వంతెన నిర్మించాలని ప్రతిపాదించడమై నది.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

100/336- 50వ డివిజన్ ఖుద్దూస్ నగర్ ప్రాంతంలో వివిధ అడ్డరోడ్లలో ఉన్న సైడ్ డ్రైన్ పూర్తిగా పాడై మురుగు నీరు ప్రవహించటం లేదు. దీనివలన అంటు వ్యాధులు ప్రబలుతున్నవి.

కావున, 50వ డివిజన్ ఖుద్దూస్ నగర్‌లోని ప్రతి అడ్డ రోడ్ల నందలి సైడ్ డ్రైన్స్ నూతనముగా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

101/337- 50వ డివిజన్ ఏలూరు కాలువ రైతు బజారు ప్రక్కన గల ఖాళీ స్థలము నందు కర్మల భవనం నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. దీనివలన చుట్టూ అందుబాటులో వున్న పలు డివిజన్ల పేద ప్రజలకి పూర్తిగా ఉపయోగపడును.

కావున, వెంటనే కర్మల భవనము నిర్మాణమునకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

102/338- 50వ డివిజన్ కేదారేశ్వరిపేట మ్యాంగో, ఫ్రూట్స్ మార్కెట్ వెనుక మరియు దాని ప్రక్కన ఖాళీ స్థలాల్లో మార్కెట్టులో మిగిలిపోయిన చెత్త, వేస్ట్ ఫ్రూట్స్ అన్నియూ డంపింగ్ చేయడం వలన కళ్యాణ మండపమునకు దుర్వాసన వ్యాపించి ఫంక్షన్లకు లీజుకు తీసుకొనుటకు నిరాకరిస్తున్నారు. అక్కడ చెత్తను డంపింగ్ చేయకుండా ఆ స్థలమును స్థానిక పెద్దల భాగస్వామ్యం, సహకారంతో పార్కులాగా అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

103/339- 50వ డివిజన్ నందు కేదారేశ్వరిపేట 5వ లైను గ్రంధాలయం ప్రక్కన గల వీధి నుండి శాంతి నగర్ చర్చి వరకు గల మంచి నీటి సరఫరా చేయు 800 యం.యం. వ్యాసం గల ఆర్.సి.సి. పైపు పలుమార్లు లీకేజీలు ఏర్పడి నీరు వృధాగా పోవుచున్నది. అంతే గాకుండా సరఫరాలేని సమయమునందు మురుగు నీరు చేరుచున్నది. కావున, పాత పైపు స్థానమున జి.ఐ. పైపు గానీ లేదా ఐరన్ పైపు గానీ పూర్తి స్థాయిలో మార్పు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

104/340- 50వ డివిజన్ నందు ప్రసిద్ధి చెందిన మ్యాంగో ఫ్రూట్స్ మార్కెట్టు వున్నది. మ్యాంగో మార్కెట్టు వలన నగరములో ట్రాఫిక్ సమస్యలు ఫ్రూట్స్ వేస్ట్ వలన చెత్త విపరీతముగా పెరిగి అంటు వ్యాధులకు నిలయంగా మారినది. గతంలో నగరం వెలుపల వున్న ప్రాంతమునకు మ్యాంగో, ఫ్రూట్స్ మార్కెట్టును తరలించుటకు ప్రభుత్వ నిధులతో బిల్డింగ్ నిర్మాణాలు చేసినారు. కానీ నగరము నుండి మార్కెట్టును తరలింపు చర్యలు చేపట్టబడలేదు. కావున, వెంటనే మార్కెట్టు తరలింపు చర్యలు త్వరితంగా పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

105/341- 50వ డివిజన్ నందు పేద మధ్య తరగతి ప్రజల సౌకర్యార్థం మ్యాంగో మార్కెట్టు నందు కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టినారు. కానీ నిర్మాణం అసంపూర్తిగా మధ్యలో నిలుపుదల చేయబడినది. దీని వలన నిర్మాణం చేసిన భాగం పాడైపోవును.

కావున, వెంటనే కళ్యాణ మండపం నిర్మాణం పూర్తిచేసి నగరపాలక సంస్థకు ఆర్థికంగా ఉపయోగపడునట్లు తగిన కృషి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

106/342- 50వ డివిజన్‌లో వున్న అనేక వీధులలో సైడ్ కాల్వలు నిర్మించి చాలా కాలము అయినది. శానిటరీ వర్కర్లు కాల్వలలో మురుగు తొలగించుటకు ఉపయోగించే కర్ర పారలు కూడా ఉపయోగించటానికి వీలుకాని విధముగా చాలా చిన్నవిగా వున్నవి. మురుగు నీరు సక్రమముగా ప్రవహించటం లేదు. కావున, 50వ డివిజన్‌లోని అన్ని వీధులలో సైడ్ కాలువలు వెడల్పు చేస్తూ తగిన రిపేర్లు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>**

107/343- నగరంలోని అన్ని ప్రాంతములలో వున్న మరుగుదొడ్లను మరమ్మత్తులుచేసి బాగుచేయాలని మరియు ప్రజలు ఎక్కువగా వుండే ప్రాంతాలలో మరికొన్ని దొడ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

108/344 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న పాత డోర్ నెంబర్ల స్థానములో యూనిక్ డిజిటల్ అడ్రస్సింగ్ సొల్యూషన్ ఫర్ అర్బన్ డ్వెల్లింగ్ ద్వారా డిజిటల్ నెంబర్లు అమలు చేయుటకు సర్వే నిర్వహించడమైనది. సదరు డిజిటల్ డోర్ నెంబరు సర్వే విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో తుది దశలో వున్నది.

సెక్షన్ 418 ఆఫ్ హెచ్.యం.సి. యాక్టు 1955 ప్రకారము ఇండ్లకు డోర్ నెంబరు ఇచ్చుటకు మరియు మార్పుదల చేయుటకు కార్పోరేషన్‌కు అధికారము కలదు.

సదరు పాత డోర్ నెంబర్ల స్థానములో డిజిటల్ డోర్ నెంబర్లు అమలుపరచు విషయములో కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి2-114726/16)

109/345- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.172, ది.27-08-2016 లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 12.052% నుండి 15.196% వరకు పెంచుతూ, ది.01-07-2015 నుండి 31-07-2016 వరకు ప్రావిడెంటు ఫండ్ ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-08-2016 జీతము నుండి నగదు రూపములో పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను మరియు సదరు జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.C1-120905/2015 E No.18700)

110/346 - గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.173, ది.30-08-2016 నందు డియర్‌నెస్ రిలీఫ్‌ను నగరపాలక సంస్థలోని అందరు పింఛనుదార్లకు ఈ దిగువ తెలిపిన విధముగా పెంపుదల చేయుచూ ఉత్తర్వులను జారీచేసియున్నారు.

1. 2015 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందు పింఛనుదారులకు 12.052% నుండి 15.196% వరకు పెంచుతూ,
2. 2010 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 83.032% నుండి 88.168% వరకు పెంచుతూ,
3. 2005 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 201.588% నుండి 211.95% వరకు పెంచుతూ,

మరియు

4. 1999 పి.ఆర్.సి. ప్రకారము పింఛనును పొందుచున్న వారికి 205.318% నుండి 214.316% వరకు పెంచుతూ ఆదేశించినారు.

సదరు పైన తెలిపిన డియర్‌నెస్ రిలీఫ్ పెంపుదలను ది.01-07-2015 నుండి ది.31-07-2016 వరకు అరియర్సును పింఛనుదారులకు సెప్టెంబరు, 2016వ నెలలో చెల్లించు ఆగష్టు నెల 2016 నెల పింఛనుతో చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.173, ది.30-08-2016 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్‌ను విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లు మరియు కుటుంబ పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-135320/2015) (E.No.15237/2015).

111/347- శ్రీ కె.పి.కె. సంధ్య, సూపరింటెండెంట్‌గా విజయవాడ నగరపాలక సంస్థ యందు పనిచేయుచున్నారు. ది.29-06-2016న దాఖలుపరచిన అర్జీలో శ్రీ కె.పి.కె. సంధ్య, సూపరింటెండెంట్ తన యొక్క ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా విధులను సక్రమముగా నిర్వర్తించలేకపోవుచున్నానని, కావున ది.30-09-2016 నుండి స్వచ్ఛందముగా పదవి నుండి వైదొలగుటకు అనుమతించవలసినదిగా ఆఫీసు వారిని కోరియున్నారు. అతని సర్వీసు పుస్తకమును పరిశీలించగా వీరికి 58 సంవత్సరముల వయస్సు నిండినందున ది.31-05-2015న పదవీ విరమణ చేసినారు. తరువాత గవర్నమెంటు వారు పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరములకు పెంచినందున వారు మరలా ది.01-09-2015 నుండి విధులలో చేరినారు. అందువలన వీరికి ఇంకనూ ది.31-05-2017 వరకు సర్వీసు యున్నది. ఆఫీసు వారు ది.08-07-2016న వీరి యొక్క స్వచ్ఛంద పదవీ విరమణ గురించి మరియొకసారి పునరాలోచించుకొనవలసినదిగా తెలియజేయటమైనది. దరిమిలా వారు ది.08-07-2016న ఆఫీసు వారిచ్చిన నోటీసునకు తాను స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు నిశ్చయించుకొని యున్నాననియూ, కావున ది.30-09-2016 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతించవలసినదిగా కోరియున్నారు.

కావున, శ్రీ కె.పి.కె. సంధ్య, సూపరింటెండెంట్‌గా ది.30-09-2016 సాయంత్రము నుండి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు అనుమతి మంజూరు చేయుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

(Rc.C1-131865/2016 E.No.95125)

112/348- జాయింట్ సెక్రటరీ మరియు మిషన్ డైరెక్టర్ (SBM), భారత ప్రభుత్వం వారి లేఖ, తేది: 16-3-2016 ననుసరించి విజయవాడ నగరములో 100 శాతం బహిరంగ మల-మూత్ర విసర్జనలను నిర్మూలించుటకుగాను ది.17-3-2016 నుండి విజయవాడ నగరపాలక సంస్థ అంచెలంచెలుగా తీసుకున్న వివిధ చర్యలు క్రింద తెలియచేయడమైనది.

1. నగర ప్రాంతములో బహిరంగ మల మూత్ర విసర్జక ప్రదేశాలను గుర్తించి నిర్మూలించడానికి ప్రజల భాగస్వామ్యంతో, నగరపాలక సంస్థ సిబ్బందితో, పేదరిక నిర్మూలన విభాగముతో, స్లమ్ సమాఖ్య అధ్యక్షులు / అధ్యక్షురాలతో, టీచర్లు మరియు విద్యార్ధులతో, సామాజిక కార్యకర్తలతో, స్వచ్ఛ గ్రహీలతో, సంబంధిత కార్పొరేటర్లతో ఒక జట్టుగా ఏర్పాటు చేసి సదరు ప్రాంతాలలో ప్రజలను భాగస్వామ్యం చేయుట జరిగినది.
2. ఏర్పాటు చేసిన స్వచ్ఛగ్రహీకి ప్రతి ఒక బహిరంగ మల-మూత్ర విసర్జన ప్రదేశాన్ని కేటాయించడమైనది. సదరు స్వచ్ఛగ్రహీ వారు బహిరంగ మల మూత్ర విసర్జక ప్రదేశాలను సందర్శించి, సంబంధిత సంఘాల వారికి, ప్రజా ప్రతినిధుల వారికి, వార్డు కమిటీ ప్రతినిధులకు మరియు ఇతరులకు జరిగిన సమావేశ కార్యక్రమము ప్రాముఖ్యత గురించి వివరించి విధిగా నిషేధం చేయవలెనని తెలియచేయడమైనది.
3. స్వచ్ఛ గ్రహీలను గుర్తించి వారిని ఒక్కొక్క ప్రదేశానికి మూడు షిఫ్ట్ల వారీగా ముగ్గురు స్వచ్ఛగ్రహీలను పర్యవేక్షణ కొరకు కేటాయించడమైనది.
4. బహిరంగ మల మూత్ర విసర్జన వలన వచ్చు వ్యాధులు మరియు ఇతర అవగాహన కార్యక్రమాల కొరకు అందుబాటులో ఉన్న జానపద, ఆడియో వీడియో మొదలగు వాటి ద్వారా కమిటీలకు మరియు స్వయం సహాయక సంఘాలకు శిక్షణా తరగతులు ప్రోత్సహించడం జరిగినది. బహిరంగ మల మూత్ర విసర్జన ప్రదేశము నందు కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు హెల్త్ ఎడ్యుకేటర్ ద్వారా రంగవల్లి కార్యక్రమములు చేపట్టబడుచున్నవి.
5. బహిరంగ మల మూత్ర విసర్జన ప్రదేశమును నిషేధించిన బహిరంగ మల మూత్ర విసర్జక ప్రదేశముగా గుర్తించబడిన తరువాత 4 నుండి 6 నెలల వ్యవధిలో పర్యవేక్షించినందుకుగాను ఒక్కొక్క స్వచ్ఛగ్రహీనకు రూ.5,000/-లు విడతల వారీగా చెల్లించడం జరుగును.

విజయవాడ నగర పరిధిలో ఉన్న 59 కార్పోరేటర్ల డివిజన్‌లలో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన104 స్కూళ్ళ నందు విద్యను అభ్యసించే విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక కార్పోరేటర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, స్వయం సహాయక గ్రూప్స్ వారు సమర్పించిన స్వీయ ధృవీకరణ పత్రముల ద్వారా విజయవాడ నగరము నందు 100 శాతం బహిరంగ మల మూత్ర విసర్జన జరుగుటలేదని ధృవీకరించినారు.

కావున, విజయవాడ నగరమును 100 శాతం బహిరంగ మల-మూత్ర విసర్జన జరుగకుండా నిషేధము (Open Defecation Free) సాధించిన నగరముగా ప్రకటించుటకు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయుటకుగాను కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.F1-143363/15)

113/349 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్వా/ సి.ఎమ్.ఇ.వై. గ్రూపులలో 2,984 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానం నెం.9/9, తేది: 4-4-2016 ప్రకారం విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ నందు 2,984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి ఇంటి నుండి బుట్టల ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట డ్రైన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు 2,984 మంది వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పోరేషన్‌వారు పొందుపరచిన నియమనిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రము సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూపుల యొక్క ఒప్పంద కాల పరిమితి (ది.01-04-2016 నుండి ది.31-8-2016 వరకు) కౌన్సిల్ వారి తీర్మానము నెం.9/9, తేది: 4-4-2016 ప్రకారం ది.31-8-2016తో ముగిసినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.ఎమ్.ఎస్. నెం.279, తేది: 31-12-2015 ప్రకారం అవుట్ సోర్సింగ్ వర్కులను రాష్ట్రం మొత్తం ఒకే పద్ధతిలో సర్వే నిర్వహించి, టెండరు ప్రక్రియ నిర్వహించి పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఏజెన్సీలకు అప్పగించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

సదరు ఉత్తర్వుల ననుసరించి కౌన్సిల్ వారి తీర్మానం నెం.536, 354, 407 & 505, తేది: 29-1-2016 ననుసరించి పారిశుద్ధ్య పనుల నిర్వహణను ఏజెన్సీలకు అప్పగించవలసి యున్నది. విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 59 శానిటరీ డివిజన్ల నందు నివాసము, నివాసేతరము మరియు వాణిజ్య సముదాయముల అసెస్‌మెంట్ సర్వే నిర్వహించు ప్రక్రియను మెస్సర్స్. విజన్ ఇండియా, గుడివాడ, కృష్ణాజిల్లా వారికి అప్పగించడమైనది. సదరు సర్వే పని పూర్తి అయిన పిదప రిపోర్టును తయారు చేసి ప్యాకేజీలుగా విభజించి టెండరు ప్రక్రియ నిర్వహించి పారిశద్ధ్య పనుల నిర్వహణా బాధ్యతను ఏజెన్సీలకు అప్పగించవలసి యున్నది.

కృష్ణా పుష్కరాలు-2016 సందర్భముగా సర్వే ప్రక్రియలో జాప్యం చోటు చేసుకున్నందున, మెస్సర్స్. విజన్ ఇండియా, గుడివాడ వారు సర్వేను సకాలములో పూర్తి చేయలేకపోవుట జరిగినది. సదరు 443 గ్రూపుల వారి కాంట్రాక్టు కాలపరిమితి ది.31-8-2016తో ముగిసినందున ది.1-9-2016 నుండి ది.31-3-2017 వరకు పాత పద్ధతి ద్వారా అనగా 443 గ్రూపుల ద్వారా 2,984 మంది సి.ఎమ్.ఇ.వై. / డ్వాక్వా వర్కర్లను కొనసాగించుటకు మరియు మెస్సర్స్. విజన్ ఇండియా, గుడివాడ వారికి అప్పగించిన సర్వే పూర్తి అయిన వెంటనే ప్యాకేజీలుగా విభజించి ఏజెన్సీలకు అప్పగించిన తదుపరి ఏజెన్సీల ద్వారానే వేతనములు చెల్లించు విధముగా చర్యలు గైకొనబడునని అప్పటి వరకు శానిటరీ డివిజన్ల యందు పారిశుద్ధ్య పనులకు ఎటువంటి ఆటంకము లేకుండా 443 గ్రూపులకు సంబంధించిన సి.ఎమ్.ఇ.వై / డ్వాక్వా ద్వారానే పనులు నిర్వహించవలసి యున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పాత పద్ధతి ద్వారానే అనగా 443 గ్రూపుల వారిచే సప్లయి చేయబడిన 2,984 మంది డ్వాక్వా మరియు సి.ఎమ్.ఇ.వై వర్కర్ల ద్వారా మరియొక 7 నెలలు అనగా ది.1-9-2016 నుండి ది.31-3-2017 వరకు పారిశుద్ధ్య పనులు కొనసాగించుటకు అగు వ్యయము షుమారు రూ.26 కోట్లను మంజూరు చేయవలసినదిగాను మరియు 2016-17 ఆర్ధిక సం.మునకు సాధారణ నిధులలో డ్వాక్వా / సి.ఎమ్.ఇ.వై. వర్కర్ల వేతనం క్రింద రూ.42 కోట్ల ప్రొవిజన్ కూడా చూపబడినదనియు కావున సదరు రూ.26 కోట్ల మొత్తమును వేతనముగా చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.
(Rc.F15-113014/2015)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.23-09-2016 శుక్రవారం ఉదయము గం.10.30ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీమతి దోమకొండ జ్యోతి
10. శ్రీ జాస్తి సాంబశివరావు
11. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
12. శ్రీమతి కొత్త రమాదేవి
13. శ్రీ చెన్నుపాటి గాంధి
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి
21. శ్రీ పల్లెం రవికుమార్
22. శ్రీ గౌరిపర్తి వెంకట నరసింహారావు
23. శ్రీ చందన సురేష్
24. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు
25. శ్రీ గుండారపు హరిబాబు
26. శ్రీ షేక్ హబీబుల్లా
27. శ్రీ యేదుపాటి రామయ్య
28. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
29. శ్రీమతి గుర్రం కనకదుర్గ
30. శ్రీమతి నాగోతి నాగమణి
31. శ్రీమతి కొరికాని అనురాధ
32. శ్రీ వెణుతురిమిల్లి హరనాధ స్వామి
33. శ్రీమతి సుకాశి సరిత
34. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
35. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
36. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
37. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
38. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
39. శ్రీ షేక్ ఆసిఫ్
40. శ్రీమతి పైడిమాల సుభాషిణి
41. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
42. శ్రీమతి కొండపల్లి అనసూయ
43. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
44. శ్రీ ఆత్కూరి రవికుమార్
45. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
46. శ్రీ గండూరి మహేష్
47. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
48. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
49. శ్రీ బుల్లా విజయకుమార్
50. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
51. శ్రీమతి పిరియా జగదాంబ
52. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
53. శ్రీమతి పైడి తులసి
54. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

<u>కో- ఆప్టెడ్ సభ్యులు</u> :

1. శ్రీ మహమ్మద్ ఫాతుల్లా
2. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
3. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
4. శ్రీ కోలపల్లి గణేష్
5. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> :

1. శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, ఎమ్.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

**<u>సంతాప తీర్మానము</u> :**

డి.18-09-2016న జమ్మూకాశ్మీర్‌లో యూరి అనే ప్రాంతములో ముష్కరులైన పాక్ ఉగ్రవాదులు దొంగచాటుగా భారత సైనిక స్థావరం పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆ దాడిలో అమరులైన 18 మంది భారత యువ జవానులకు నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయవాడ నగరపాలక సంస్థ తెలియచేస్తుంది.

****

సభ మొదలై, యూరి ప్రాంతములో అమరులైన 18 మంది భారత యువ జవానులకు సంతాపము ప్రకటించిన వెంటనే వై.యస్.ఆర్.సి.పి. సభ్యులు సభలో ఎజెండాలో లేని విషయముపై గందరగోళము సృష్టించినందున, సభాధ్యక్షులైన మేయరు గారు ఈ క్రింది పేర్కొనబడిన వై.యస్.ఆర్.సి.పి. సభ్యులను సభ నుండి మధ్యాహ్నము వరకు సస్పెండ్ చేయడమైనది.

శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, ఫ్లోర్ లీడర్, వై.యస్.ఆర్.సి.పి., శ్రీ భవకుమార్ బొప్పన, శ్రీ కావటి దామోదర రావు, శ్రీ మద్దా శివ శంకర్, శ్రీమతి చోడిశెట్టి సుజాత, శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి, శ్రీ పల్లెం రవి కుమార్, శ్రీ చందన సురేష్, శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి, శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, శ్రీమతి షేక్ బీజాన్‌బి, శ్రీ షేక్ ఆసిఫ్, శ్రీ బుల్లా విజయ కుమార్, శ్రీమతి అవుతు శ్రీశైలజ.

| | |
|---|---|
| 1/237 | ధృవీకరించడమైనది. |
| 2/238 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/239 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 4/240 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 5/241 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 6/242 | వాయిదా వేయడమైనది. |
| 7/243 | కేసు పరిష్కరించుటకు త్వరితగతిన చర్యలు చేపట్టవలసినదిగా హైకోర్టు యం.యస్సీ గారిని మరియు కమీషనరుగారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 8/244 | అమృత్ పథకములో చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 9/245 | స్ట్రామ్ వాటర్ డ్రెయిను నిధులతో చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 10/246 | తగు చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 11/247 | 14వ ఆర్థిక సంఘము మిగులు నిధులతో చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 12/248 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 13/249, | ప్రతిపాదన ఆమోదిస్తూ నగరపాలక సంస్థ నియమ నిబంధనలకు లోబడి ప్రతిపాదనలో తెలిపిన గ్యాస్ కంపెనీలు ఏమైనా ముందుకు వస్తే స్థలము లీజుకు ఇచ్చుటకు తీర్మానించడమైనది. |
| 14/250 30/266, 31/267 | ప్రత్యామ్నాయముగా కబేళా వద్ద నగరపాలక సంస్థకు చెందిన స్థలములో మూడు ఎకరములు కేటాయిస్తూ దాని అభివృద్ధికి తగు చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరు గారిని కోరుతూ తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 15/251<br>18/254<br>60/296<br>77/313 | శాస్త్రీయ సర్వే అనంతరము పారిశుద్ధ్య సిబ్బందిని క్రమబద్ధీకరించుటకును, 18/254లో తెలిపిన ప్రకారము పారిశుద్ధ్య మెరుగుదలకు తక్షణ చర్యలు చేపడుతూ, అవసరమైనచోట్ల క్రొత్త డంపర్‌బిన్‌లు ఏర్పాటుతోపాటు కార్మికులకు అవసరమైన సామాగ్రిని అందచేయుటకు తీర్మానించడమైనది. |
| 16/252 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 17/253 | గౌరవ సభ్యురాలు ప్రతిపాదన ఉపసంహరించుకొనుచున్నందున తీర్మానము అవసరము లేదు. |
| 19/255 | నగరపాలక సంస్థ నియమ నిబంధనలకు లోబడి మైనారిటీ వసతి గృహము ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 20/256 | 4 ఎకరముల స్థలము కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 21/257 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 22/258 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 23/259 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 24/260 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 25/261 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 26/262 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 27/263 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 28/264 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 29/265 | ప్రతిపాదన ఆమోదిస్తూ రిజిస్ట్రేషన్స్ వెంటనే పునరుద్ధరించవలసినదిగా కలెక్టరు గారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 32/268 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 33/269 | ప్రతిపాదన ఆమోదిస్తూ త్వరితగతిన నిర్మాణములు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 34/270 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 35/271<br>99/335 | విజయవాడ నగరములో ఎక్కడెక్కడ వంతెనలు అవసరమో సమగ్ర పరిశీలన జరిపి, గౌరవ ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని, పూర్తి స్థాయి నివేదికను రూపొందించి తదుపరి సమావేశము నందు ఉంచుటకు తీర్మానించడమైనది. |
| 36/272 | కార్పోరేటరు నిధుల నుండి పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 37/273 | కార్పోరేటరు నిధుల నుండి పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 38/274 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 39/275 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 40/276 | పుష్కరాలు జయప్రదం చేసిన నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగ కార్మికులు అందరికి అభినందనలు తెలుపుతూ, రెండవ అంశముపై తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 41/277 | ప్రతిపాదనలోని 1వ అంశము స్ట్రామ్ వాటర్ నిధులతో చేపట్టుటకు, 2 మరియు 3 అంశములను ఆమోదిస్తూ, 4 మరియు 5వ అంశములపై ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 42/278 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 43/279 | అమృత్ పథకములో చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 44/280 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 45/281 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 46/282 | అవసరమైన టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది. |
| 47/283 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 48/284 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 49/285 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 50/286 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 51/287 | ఆఫీసు వారు తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 52/288 | గ్రీనరీ ఏర్పాటుకు తీర్మానించడమైనది. |
| 53/289 | టాయ్‌లెట్స్ ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టుటకు తీర్మానించడమైనది. |
| 54/290 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 55/291 | 3 సర్కిల్స్‌కు అవసరమైన 3 చిన్న ఎయిర్‌టెక్ మిషన్లను కాంట్రాక్టు పద్ధతి పై తీసుకొనుటకు తీర్మానించడమైనది. |
| 56/292 | తగు చర్యలు చేపట్టవలసినదిగా కమీషనరుగారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 57/293 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 58/294 | ప్రతిపాదన ఆమోదిస్తూ "విజయవాడ నగరపాలక సంస్థ గుండారపు సోమయ్య కమ్యూనిటీ హాలు" గా నామకరణము చేయుటకు తీర్మానించడమైనది. |
| 59/295 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 61/297 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 62/298 | కృష్ణా పుష్కరాలు జయప్రదం చేసిన నగర ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతూ, దేశ వ్యాప్త స్థాయిలో నగరపాలక సంస్థకు 5 అవార్డులు వచ్చిన సందర్భముగా అందరికి అభినందనలు తెలియచేస్తూ తీర్మానించడమైనది. |
| 63/299 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 64/300 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 65/301 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 66/302 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 67/303 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 68/304 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 69/305 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 70/306 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 71/307 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 72/308 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73/309 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 74/310 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 75/311 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 76/312 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 78/314 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 79/315 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 80/316 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 81/317 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 82/318 | కృష్ణా పుష్కరాలు విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున విజయవాడ నగరపాలక సంస్థ ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించడమైనది. |
| 83/319 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 84/320 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 85/321 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 86/322 | నమ్మ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 87/323 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 88/324 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 89/325 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 90/326 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 91/327 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 92/328 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 93/329 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 94/330 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 95/331 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 96/332 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 97/333 | ప్రతిపాదన వాయిదా వేయడమైనది. |
| 98/334 | ఆక్రమణలు జరుగకుండా టౌను ప్లానింగు వారు తగు చర్యలు చేపట్టవలసినదిగా ఇంజనీరింగు శాఖ వారిని ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. |
| 100/336 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 101/337 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 102/338 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 103/339 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 104/340 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 105/341 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 106/342 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 107/343 | తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 108/344 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 109/345 | జి.వోను రికార్డు చేయడమైనది. |
| 110/346 | జి.వోను రికార్డు చేయడముతోపాటు ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 111/347 | శ్రీ కె.పి.కె.ప్రేమ్‌కుమార్ సంధ్య, సూపరింటెండెంటు గారి స్వచ్ఛంద పదవీ విరమణ చేయుటకు తీర్మానించడమైనది. |
| 112/348 | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 113/349 | డ్వాక్రా మరియు సి.యం.ఇ.వై., వర్కర్ల వేతనములను ది.31-03-2017 వరకు చెల్లించుటకు కౌన్సిలు తీర్మానించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రము గం.5.15 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./-కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.